

22ND ANNIVERSARY

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక



గురువారం 21-05-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 48 రూ॥ 6.00





చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


# అయ్య బాబోయ్

ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive

# “హై రైజ్” బిల్డింగులు!

## రోగాలు కొంపలు... ఉపిరాడని పిట్టల గూళ్లు!!

## ఆకాశంలో విశాలం కాదు..గుడిసెల్లో వున్న ఆరోగ్యం కూడా ఉండదు






- భూ మీద కొనుక్కునే నరకానికి నకళ్ళు!
- కోట్లు పెట్టి కొనుక్కునే అనారోగ్య కేంద్రాలు.
- దుర్వాసన దూపాలు.. కంపుకు నిలయాలు.
- సౌకర్యాలు చచ్చు బండలు... ఉక్కపోతకు ఆవిరి బండ్లు.
- కొలిమి మంటకు స్వయంగా బంధువులు.
- చలి కాలం కూడా హాయి లేని నిద్రలేమి రాత్రులు!
- చూడడానికే ఆకాశ హ్రామ్యాలు..సమస్యల తోరణాలు.
- ఆరోగ్యంగా ఉన్నవారు పిలిచి రోగాలు కొని తెచ్చుకుంటారు.
- పేరుకే సకల సౌకర్యాలు... ఎంత సంపద వున్నా సుఖం లేని బతుకులు.
- గాలి కాలుష్యం, నీటి కాలుష్యం జీవితమంతా కంపుతో సహవాసం.
- బిల్డింగ్ మాత్రమే అందం.. లోపలికి అడుగు పెడితే అంతా వికారం.
- అలవాటు పడితే తప్ప ఆ జీవితం అగమ్య గోచరం.
- ఎంత ఎత్తులో వున్నా దోమలు, ఈగలకు ద్వారాలు తెరిచే స్వాగతం.
- అద్దాల మేడల్లో వున్నా ఆగమే వారి జీవితం.
- కొనుక్కున్న వారు పడుతున్న కష్టం పగవాడికి కూడా వద్దనేంత వేదాంతం.



## బతికుండగానే ఇదేం బతుకురా అని నేర్పించే అద్వైతం.

హైదరాబాద్, నేటిధాత్రి:

హైదరాబాద్ అంటే ఆ మాత్రం వుంటుంది. ఎటు చూసినా ఆకాశాన్ని తాకేంతటి పెద్ద పెద్ద అప్పార్టుమెంట్లు కనిపిస్తుంటాయి. కాని వాటిని అప్పార్టుమెంట్లు అనడం లేదు. అందంగా హై రైజ్ బిల్డింగులు అంటున్నారు. రోడ్డు పక్కనే ఆకాశాన్ని తాకుతున్నాయా? అని అనిపించేంత అందంగా వుంటాయి. నిజంగానే ఆ హై రైజ్ బిల్డింగ్‌లలో జీవితాలు అందంగా వుంటాయా? ఆహ్లాదంగా వుంటాయా? ఆరోగ్యంగా వుంటాయా? అంటే జీవితంలో కొన్ని చూడడానికి మాత్రమే పనికి వస్తాయి? అందంగా కనిపించే హై రైజ్ బిల్డింగుల జీవితాలు కూడా అంతే అని చెప్పకతప్పదు. పైకి కనిపించేంత అందమైన బతుకులు వారిలో వుంటాయని ఊహించుకోకండి. ఊహలకందని జీవితాలు అనుభవించాలనే రాసి వుంటేనే అందులో బతుకుతారని కూడా అనుకోకండి. ఎందుకంటే కోట్లు పెట్టి కొనుక్కునే రోగాల కుంపట్లు ఆ హై రైజ్ బిల్డింగులు. ఆశలకు పోయి కొనుక్కునే నరక కూపాలు. కాలం విదించే శిక్షలకు కార్ఖానాలు. అవును. అందులో జీవిస్తున్న వారు ఏడ్వలేక చెబుతున్న మాటలు. పైగా పక్కపక్కనే కొన్ని వుండే ఆ హై రైజ్ బిల్డింగుల వల్ల ఎదురయ్యే సమస్యలు రాస్తే రామాయణం పెద్దదౌతుంది. వింటే భారతం కనిపిస్తుంది. అందులోనే అన్నీ వికారాలు వుంటాయి. ఆకాశంలో విహరిస్తున్నట్లు జీవితాలు వుంటాయని కోట్లు పెట్టి కొనుక్కుంటారు. కాని ఊపిరాడని జీవితాలను కొని తెచ్చుకుంటారు. పొల్యూషన్ ఫ్రీ అని చేసే ప్రచారం నమ్మతుంటారు. నిజమైన భరించలేని కాలుష్యం ఎదుర్కొంటారు. భూమి మీద నుంచి వెళ్లే కాలుష్యమంతా ఆ హై రైజ్ బిల్డింగుల పై నుంచి వెళ్లలేక అందులో దూరిపోతుంది. వారి బతుకులు నకరం చేస్తుంది. అది దుమ్మైనా, దూళి అయినా, ఆఖరుకు విషవాయులైనా సరే వారు పీల్చుకోవాల్సిందే. నరకం అనుభవించాల్సిందే. అంత ఘోరంగా హై రైజ్ బిల్డింగుల జీవితాలుంటాయి. ఒక్క మాటలో చెప్పాలంటే అవి ఊపిరి కూడా ఆడనటువంటి పిట్ట గూళ్లు నయమని కొనుక్కొని అనుభవిస్తే గాని అర్థం కాదు. పైకి ఎంతో అందంగా విశాలంగానే కనిపిస్తుంటాయి. ఎందుకంటే కోట్లు పెట్టి కొన్న తర్వాత అదో అందమైన ప్రపంచం మాత్రమే అనుకోవాలి. అందవిహీనమైన జీవితాలను బహుమతిగా పొందాలి. హైరేజ్ బిల్డింగులు రోగాల కూపాలు అనే సంగతి కొన్న తర్వాత గాని తెలియదు. నిర్మాణం చేసేవారు చెప్పరు. ప్రచారంలో ఎక్కడా ఆ మాట చెప్పరు. ఉన్నతమైన జీవితాలకు నిలయాలుగా మాత్రమే ఊదరగొడతారు. వాటిని నమ్మి కొనుగోలు చేసుకొని నరకాలు అనుభవిస్తున్నారు. స్వచ్ఛమైన గాలి అందుతుందని కలలుకంటారు. కాని కాలుష్యం పీల్చుకోవాల్సి వుస్తుందని ఊహించరు. నిర్మాణ దారుల చెప్పరు. వందలకోట్లు పెట్టి నిర్మాణం చేస్తున్నామని మాత్రమే చెబుతారు. అది నమ్మి కోట్లు పెట్టి కొనుక్కుంటారు. సకల సౌకర్యాలు వుంటాయి. వాటితోపాటు సమస్యలు కూడా వుంటాయి. అందులోనే అన్నీ వుంటాయంటారు. అందుకే ఆసుపత్రులు కూడా వుంటాయి. ఆర్యోగ్యంగా వుండాల్సిన ప్రాంతాలలో ఆసుపత్రులు వెలుస్తున్నాయి అంటేనే ఎక్కడో తేడా జరుగుతుందన్న సత్యాన్ని మాత్రం గ్రహించరు. ఒకప్పుడు హైదరాబాద్‌లో వుండే ఆసుపత్రులు ఎన్ని? ఇప్పుడు వున్న ఆసుపత్రులు ఎన్ని? నగరం పెరుగుతున్న కొద్దీ ఆసుపత్రులు కూడా పెరుగుతూ వచ్చాయి. అంటే ఆరోగ్యం జనం దగ్గరకు వస్తున్నట్లు లెక్క కాదు. ప్రజలు రోగాల బారిన పడుతున్నారని అర్థం. అలాగే హై రైజ్ బిల్డింగుల్లోనూ ఆసుపత్రులు వుండాల్సి వస్తుందంటే అన్ని సౌకర్యాలు అతి దగ్గర వున్నట్లు కాదు. అనారోగ్యాలను దరి చేసుకుంటున్నామన్న సంగతి మర్చిపోతున్నారు. ప్రతి హై రైజ్ బిల్డింగ్‌లో కొన్ని వేల మంది నివాసాలు వుంటున్నారు. అంటే కొన్ని వందల ఎకరాల్లో విస్తరించి వుండే గ్రామ జనాభా కొన్ని వందల గజాల్లో నివాసముంటున్నారు. ఒకరి నెత్తి మీద మరోకరు అన్నట్లు ఆవాసాలు కొనుక్కుంటున్నారు. ప్రతి ఇంటి నుంచి వచ్చే గాలి, నీరు, మురుగునీరు వాసనలు ప్రతి బిల్డింగును పలకరిస్తూ పోతుంటాయి. ఆ వాసన వదిలిపెడుతూ వెళ్తుంటాయి. నీళ్లయితే నేరుగా కిందికి వెళ్తుంటాయోమో గాని వాసన మాత్రం అందిరికి వదులుతూ, పంచుతూ వెళ్తుంది. ఆ దుర్వాసనలను ప్రతి క్షణం పీల్చుకుంటూ బతుకుతుంటారు. దుర్వాసనతోనే దూపాలు వేసుకున్నట్లు పీల్చికుంటారు. ఆరోగ్యాలు పాడు చేసుకుంటారు. అది పైకి కనిపించని అనార్యోన్ని ముందు పరిచయం చేసుకుంటూ వుంటారు. అంతకు ముందు లేని అనారోగ్య సమస్యలు మెల్లిగా ఒంటికి చేరుతుంటాయి. అదంతా హై రైజ్ బిల్డింగ్‌లో బతుకుతున్నందన వస్తుందన్న ఆలోచన చేయరు. వయసు పెరుతుందన్న ఆలోచనతో నిజాన్ని తెలుసుకోరు. ఒక్క పూట ఆ కాంపౌండ్‌లో పనిచేసే కార్మికులు పనికి విరామం ఇస్తే ఇక అంతే గతి. అందుకే ఆసుపత్రుల్లో ఎప్పుడూ కార్మికులు ఫినాయిల్‌తో క్లీన్ చేస్తుండడం చూస్తుంటాం. సరిగ్గా హై రైజ్ బిల్డింగుల్లోనూ కార్మికులు ప్రతి క్షణం పని చేస్తూనే వుంటారు. పైన పటారం లోన లొటారం క్లీనింగ్‌తో వచ్చే లాభం ఏమీ వుండదు. ఐదంతుస్తుల ఆసుపత్రుల్లోనే రోజంతా క్లీన్ చేసినప్పుడు, హై రైజ్ బిల్డింగుల్లో ఎంత క్లీన్ చేసినా కంపు పోతుందా? దుర్వాసనలు ఆగుతాయి? మనుషుల ఉచ్వాస, నిశ్వాస నుంచి మొదలు, అంతా కాలుష్యమే. అంతంటా కంపు ప్రాంతమే? అన్ని రకాల సౌకర్యాలు వుంటాయని మురిసిపోయినంత కాలం కూడా అందులో చేరిన వారు ఆరోగ్యంగా వుండరు. ఆ వాతావరణంలోకి చేరుకున్నకొద్ది రోజులకే వారి ఒంటిలోమార్పులు చూస్తారు. రకరకాల సమస్యలు ఆరోగ్య సమస్యలు ఎదురుకావడం గమనిస్తారు. ఓవైపు ఉక్కపోతలు, మరో వైపు దుర్వాసనలు చూస్తుంటారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఎండా కాలం వచ్చిందంటే చాలు కొలిమి మంటలను చూస్తారు. ఎల్లప్పుడూ ఏసిలు లేకుండా బతకలేదు. హై రైజ్‌బిల్డింగుల్లో చేరక ముందు స్వచ్ఛమైన గాలిని పీల్చుకుంటామని అనుకుంటారు. కాని అసలు స్వచ్ఛత అంటే మర్చిపోయి బతుకుంతుంటారు. ఎప్పుడూ ఇంట్లోనుంచి బైటకు వెళ్లిపోదామా? అని జనం చూస్తుంటారు. కొనుక్కున్న ఖర్మానికి బకలాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తుంటారు. కోట్లు పెట్టి కొనుక్కున్న హై రైజ్ బిల్డింగులు అమ్మకోలేరు. అవి వదిలేసి వెళ్లిపోలేరు. అంతలా నరకం చూస్తారు. చలి కాలం కూడా హాయిగా నిద్రపోని రాత్రులు చూస్తారు. ఆరోగ్యంగా వున్న వారు కోట్లు ఖర్చు చేసి, పిలిచి పిలిచి రోగాలను తెచ్చుకుంటారు. ఆరోగ్యమే మహాబాగ్యమని చదువుకున్న వాళ్లు కూడా కోట్లు పోసి అనారోగ్యాన్ని కోరి తెచ్చుకున్నామని ఆందోళన చెందుతున్నారు. హాయిగా అందమైన ఊహా లోకలంలాగా జీవితం గడపాలని కలలు కని, ఆరోగ్యాలు పాడై, అయితే ఆసుత్రుల్లో లేకుంటే మురికి కూపంలో బతకాల్సి వస్తుందన్న సత్యాన్ని గ్రహిస్తున్నారు. చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకుంటే వచ్చే లాభమేమీ వుండదు. ఎంత సంపద వున్నా సుఖం లేని జీవితాలు కోరి కోరి తెచ్చుకోవడం అంటే హై రైజ్ బిల్డింగులు కొనుక్కోవడమే అంటున్నారు. పైకి ఎంతో అంతంగా కనిపించినా, లోపల వారి జీవితాలు ఎంతో వికామైపోతున్నాయి. అవి కొనుక్కున్న వారు పడుతున్న కష్టం పగవాడికి కూడా వద్దనేంత వేదాంతం ప్రతి ఒక్కరిలోనూ అబ్బుతుంది. బతికుండగానే ఇదేం బతుకురా? అని అనిపించేంత అద్వైతం కూడా అనుభవించాల్సి వస్తుంది. ఇంత చెప్పినా హై రైజ్ బిల్డింగ్ స్టేటస్ సింబల్ అనుకుంటే మీ ఖర్మ???


TQRCG

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి



# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

22nd ANNIVERSARY



గురువారం 21-05-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 48 రూ॥ 6.00




## నెట్ జీరో సిటీ తరహాలోనే
# ఫ్యూచర్ సిటీ

- అంతర్జాతీయ స్థాయిలో మౌలిక వసతుల కల్పన
- ఫ్యూచర్ సిటీలో పరిశ్రమలు, హెల్త్ క్లస్టర్ ఏర్పాటుపై దృష్టి
- ఇన్వెస్ట్ తెలంగాణకు ప్రత్యేక సెల్, కార్యాలయం ఏర్పాటు



- 1500 ఎకరాల్లో డేటా సిటీ అభివృద్ధికి ప్రణాళికలు
- ద్వితీయ శ్రేణి నగరాల్లో జీసీసీల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి
- పరిశ్రమల శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్, నేటిధాత్రి:
ఫ్యూచర్ సిటీల పరిశ్రమల ఏర్పాటు, ఇతర అభివృద్ధి పనులకు సంబంధించి పరిశ్రమల శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంసీహెచ్ఆర్డీలో సమీక్ష నిర్వహించారు. భారత్ ఫ్యూచర్ సిటీలో భూ కేటాయింపులు, పరిశ్రమల ఏర్పాటుపై చర్చించారు. నెట్ జీరో సిటీ తరహాలోనే ఫ్యూచర్ సిటీ డిజైన్లు ఉండాలని సీఎం తెలిపారు. మౌలిక వసతుల కల్పన అంతర్జాతీయ స్థాయిలో ఉండాలని.. ఇందులో రాజీపడొద్దని స్పష్టం చేశారు. అంతర్జాతీయ స్థాయి నగరాలను అధ్యయనం చేయాలని.. ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి చేసిన తర్వాతే భూ కేటాయింపులు చేయాలని సూచించారు. అంతర్జాతీయ స్థాయి సంస్థలను ఫ్యూచర్ సిటీకి తీసుకురావాలని సీఎం అన్నారు.

ఫ్యూచర్ సిటీలో ప్రజాప్రతినిధులు, సివిల్ సర్వీస్ అధికారులు, జర్నలిస్టులకు 500 ఎకరాలు కేటాయించాలని సీఎం తెలిపారు. కేంద్రం ప్రకటించిన హెల్త్ క్లస్టర్‌ను ఫ్యూచర్ సిటీకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైతే ప్రధాని మోదీని కలిసి హెల్త్ క్లస్టర్ కేటాయించాలని విజ్ఞప్తి చేద్దామని ముఖ్యమంత్రి అన్నారు.

జూన్‌లో ఫ్యూచర్ సిటీ ఇండస్ట్రియల్ పార్క్‌లో పరిశ్రమల ఏర్పాటుకు శంకుస్థాపన జరిగేలా చూడాలన్నారు. భూ కేటాయింపు జరిగిన వెంటనే పరిశ్రమలు నిర్మాణం మొదలు పెట్టేలా నిబంధనలు విధించాలని తెలిపారు. ఇన్వెస్ట్ తెలంగాణ పేరుతో పెట్టుబడుల ఆకర్షణకు ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇన్వెస్ట్ తెలంగాణ కోసం ఆకర్షణీయమైన లోగో, వెబ్‌సైట్ రూపొందించాలని వెల్లడించారు. ఇన్వెస్ట్ తెలంగాణ కోసం ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేయాలన్నారు.

రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే వారి కోసం ఎస్కార్ట్ ఆఫీసర్ వ్యవస్థను రూపొందించాలని సీఎం ఆదేశించారు. గ్రూప్-1 స్థాయి అధికారిని ఎస్కార్ట్ ఆఫీసర్‌గా నియమించే అంశాన్ని పరిశీలించాలని తెలిపారు. తమిళనాడు, గుజరాత్ పారిశ్రామిక విధానాన్ని అధ్యయనం చేయాలన్నారు. బుల్లెట్ ట్రైన్ కోసం భూ సేకరణ ప్రారంభించాలని ఆదేశించారు.

1500 ఎకరాల్లో డేటా సిటీ ఏర్పాటు చేయాలని .. డేటా సిటీ నీటి అవసరాల కోసం ఎస్టీపీలను వినియోగించాలని సూచించారు. జీసీసీలు, డేటా సెంటర్ల కోసం కరీంనగర్, వరంగల్, విజయవాడ రోడ్ల సమీపంలో ఉన్న ప్రభుత్వ భూములు గుర్తించాలని ఆదేశించారు. ద్వితీయ శ్రేణి నగరాల్లో జీసీసీ ఏర్పాటు పైనా దృష్టి పెట్టేలా విధానం రూపొందించాలన్నారు. మూడు నెలల్లో ప్రభుత్వ కార్యాలయాలు టీ-ఫైబర్‌కు కనెక్ట్ కావాల్సిందే అని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశానికి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ శశాంక్, పరిశ్రమల శాఖ కమిషనర్ నిఖిల్ చక్రవర్తి, ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## రోహిన్ రెడ్డికి పుట్టినరోజు
# శుభాకాంక్షలు
## : కట్టా శివ సుబ్రహ్మణ్యం



హైదరాబాద్, నేటిధాత్రి:
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ రోహిన్ రెడ్డికి నేటిధాత్రి డిజిటల్ మీడియా డైరెక్టర్ కట్టా శివ సుబ్రహ్మణ్యం హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

బుధవారం డాక్టర్ రోహిన్ రెడ్డి నివాసంలో జరిగిన పుట్టినరోజు వేడుకలకు హాజరైన కట్టా శివ సుబ్రహ్మణ్యం, ఇలాంటి పుట్టినరోజు వేడుకలు నిండు నూరేళ్లు ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు.

రాజకీయ రంగంలో ప్రజాసేవకు అంకితభావంతో ముందుకు సాగుతున్న రోహిన్ రెడ్డి భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రజలకు మరింత చేరువై సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని శుభాకాంక్షలు తెలియజేశారు.

## భారీగా ఎండలు.. తెలంగాణ ప్రజలకు
# సీఎం రేవంత్ కీలక సూచనలు..

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణలో ఎండల తీవ్రతపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అప్రమత్తమయ్యారు. ఎండల దృష్ట్యా ప్రభుత్వ యంత్రాంగాన్ని, రాష్ట్ర ప్రజలను ఆయన అలర్ట్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉత్తర తెలంగాణ జిల్లాలకు వాతావరణ శాఖ ప్రత్యేక హెచ్చరికలు కూడా జారీ చేసింది. దీంతో అధికారులు, రాష్ట్ర ప్రజలను సీఎం రేవంత్ రెడ్డి అప్రమత్తం చేశారు. ఈ మేరకు కలెక్టర్లకు దిశానిర్దేశం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆదేశాలు జారీ చేశారు. ఎండల తీవ్రత నేపథ్యంలో ప్రజలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సీఎం రేవంత్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. తాగునీరు, విద్యుత్ సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆజ్ఞాపించారు. అలాగే ఆస్పత్రుల్లో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, వడదెబ్బ బాధితులకు వెంటనే మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. మరోవైపు పట్టణాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు సీఎం. మధ్యాహ్నం వేళ ప్రయాణాలు తగ్గించాలని రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు, వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో తగిన చర్యలు చేపట్టేందుకు ప్రభుత్వ యంత్రాంగం సిద్ధమైంది.

## జనగణనలో కులగణనకు
# సుప్రీం ఓకే
### వ్యతిరేకిస్తూ వచ్చిన పిటిషన్ల తిరస్కరణ



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
కులగణనపై సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. జనగణనలో కులాల లెక్కింపునకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్‌తో కూడిన ధర్మాసనం అనుమతి ఇచ్చింది. కులగణనను వ్యతిరేకిస్తూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని ధర్మాసనం కొట్టివేసింది.
ఈ మేరకు బుధవారం జస్టిస్ సూర్యకాంత్‌తో కూడిన ధర్మాసనం తీర్పు వెలువరించింది. సంక్షేమ పథకాల అమలుకు కులగణన తప్పనిసరి అని స్పష్టం చేసింది. కులగణన ప్రభుత్వ విధానపరమైన నిర్ణయమని పేర్కొంది. ఈ అంశంలో కోర్టుల జోక్యం ఉండదని స్పష్టం చేసింది. జనగణన కుల ప్రాతిపదికన జరగాలా వద్దా అనేది విధానపరమైన నిర్ణయమని పేర్కొంది. వెనుకబడిన తరగతికి చెందిన వారు ఎంతమంది ఉన్నారో ప్రభుత్వం తెలుసుకోవాల్సి ఉందని ఈ ధర్మాసనం వ్యాఖ్యానించింది.
జనగణన నుంచి కులగణనను మినహాయించాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని ఈ సందర్భంగా ధర్మాసనం తిరస్కరించింది. ఈ అంశం ప్రభుత్వ విధాన పరిధిలోకి వస్తుందని వివరించింది. అందులో న్యాయస్థానాలు జోక్యం చేసుకోలేవని తెలిపింది. ఈ ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని సీజేఐ సూర్యకాంత్, జస్టిస్ జయమల్యా బాగ్చీ, విపుల్ పంచోలీతో కూడిన ధర్మాసనం విచారించింది.

## కేసీఆర్ కుటుంబ పాలన
# అంతం చేశాం
### బీజేపీ కార్యకర్తలు సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తారన్న కేంద్ర మంత్రి

- పార్టీ కోసం అంకితభావంతో కష్టపడే కార్యకర్తలు ఉన్నారని వ్యాఖ్య
- కొత్త పార్టీ వస్తుందన్న ప్రచారం అవాస్తవమని స్పష్టం
- బీఆర్ఎస్ కుటుంబ పాలనను ప్రజలు తిరస్కరించారన్న బండి సంజయ్
- తెలంగాణలో ప్రజాస్వామ్యం కోసం బీజేపీ పోరాటం కొనసాగుతుందన్న కేంద్ర మంత్రి బండి సంజయ్



హైదరాబాద్, నేటిధాత్రి:
బీజేపీ కార్యకర్తల కమిట్‌మెంట్, క్రమశిక్షణపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బీజేపీ కార్యకర్తలు సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తారని స్పష్టం చేశారు. బీజేపీలో పనిచేసే ప్రతి కార్యకర్త శిక్షణ తీసుకుని పనిచేస్తారని తెలిపారు. కమిట్‌మెంట్‌తో పార్టీ కోసం అంకితభావంతో కష్టపడతారని చెప్పుకొచ్చారు. నేను కమిట్‌మెంట్ ఉన్న కార్యకర్తను.. ఈరోజు (బుధవారం) హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. చనిపోయిన తర్వాత కూడా బీజేపీ జెండా కప్పాలని కోరుకునే కార్యకర్తలు తమ పార్టీలో ఉన్నారని పేర్కొన్నారు. తాను కూడా కమిట్‌మెంట్ ఉన్న కార్యకర్తనని చెప్పుకొచ్చారు. తన కన్న కొడుకుని కూడా విచారణకు సహకరించాలని స్వయంగా పోలీసులకు అప్పగించానని ప్రస్తావించారు. చట్టం ముందు అందరూ సమానమనే భావనతోనే వ్యవహరించానని తెలిపారు. కొత్త పార్టీ వస్తుందనేది తప్పుడు ప్రచారమని స్పష్టం చేశారు. బీజేపీ కార్యకర్తలు సిద్ధాంతాల కోసం పనిచేస్తారని, వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాదని తేల్చిచెప్పారు. తమ పార్టీని బలోపేతం చేయడంలో ప్రతి కార్యకర్త పాత్ర కీలకమని కొనియాడారు. కుటుంబ పాలనను తిరస్కరించారు.. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్‌పై బండి సంజయ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఫామ్‌హౌస్‌లో కూర్చొని కేసీఆర్ ఏమైనా మాట్లాడొచ్చని.. కానీ తెలంగాణ ప్రజలు కుటుంబ పాలనను తిరస్కరించారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి, కుటుంబ పాలనను తామే అంతం చేశామని అన్నారు. ఆయన కుటుంబ పాలన, గడీల రాజకీయాలను బద్దలు కొట్టామని చెప్పుకొచ్చారు. తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు బీజేపీ నిరంతరం పోరాడుతోందని బండి సంజయ్ స్పష్టం చేశారు.

## నేటి నుంచి సరస్వతి
# అంత్యపుష్కరాలు
### ఏర్పాట్లు పూర్తి చేశామన్న మంత్రి సురేఖ



వరంగల్, నేటిధాత్రి:
సరస్వతి అంత్యపుష్కరాలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

12 లో

# ట్రంప్ అధికారాలకు కత్తెర



- ఇరాన్‌పై దూకుడుకు అమెరికా సెనెట్ అడ్డుకట్ట
- యుద్ధ అధికారాల పరిమితికి ఆమోదం పొందిన తీర్మానం
- ఇరాన్‌తో చర్చలు విఫలమైతే దాడులు తప్పవన్న ట్రంప్
- అమెరికా-ఇజ్రాయెల్ చర్యలకు ఇరాన్ నుంచి గట్టి హెచ్చరికలు
- పశ్చిమాసియా ఉద్రిక్తతలతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ఆందోళన
- శాంతి చర్చలకు ప్రపంచ దేశాల ఒత్తిడి అవసరం

డెస్క్, నేటిధాత్రి:
ప్రపంచం అతలాకుతలం అవుతున్నా.. తనకేమీ పట్టనట్టు ట్రంప్ మహాశయుడు ఫిడేల్ వాయిస్తున్నాడు.

12 లో

## బీఆర్ఎస్‌ను దెబ్బతీయడమే
# కాంగ్రెస్-బీజేపీ కుట్ర
### ప్రజాబలం ఉన్న పార్టీని కుట్రలతో దెబ్బతీయలేరన్న ఎంపీ

- కాంగ్రెస్, బీజేపీలు బీఆర్ఎస్‌ను దెబ్బతీసేందుకు కుమ్మక్కయ్యాయి: ఎంపీ వద్దిరాజు
- ఎన్ని కుట్రలు చేసినా ప్రజాబలం ఉన్న బీఆర్ఎస్‌ను ఏమీ చేయలేరని వ్యాఖ్య
- బీఆర్ఎస్‌ను బలహీనపర్చడమే కాంగ్రెస్, బీజేపీల లక్ష్యం: వద్దిరాజు
- ప్రజాబలం ఉన్న పార్టీని కుట్రలతో దెబ్బతీయలేరన్న ఎంపీ
- కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు, బీఆర్ఎస్ పాలనపై ప్రశంసలు
- యువత, మహిళలకు మరిన్ని అవకాశాలు కల్పిస్తామని హామీ
- ఉమ్మడి జిల్లాలో 10కి 10 స్థానాలు గెలవాలని పార్టీ శ్రేణులకు వద్దిరాజు పిలుపు

ఖమ్మం, నేటిధాత్రి:
కాంగ్రెస్, బీజేపీలు బీఆర్ఎస్‌ను ఏకాకిని చేసే ఏకైక ఎజెండాతో కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర మండిపడ్డారు. ఎన్ని కుట్రలు చేసినా, కుయుక్తులు పన్నినా ప్రజాబలం దండిగా ఉన్న బీఆర్ఎస్‌ను ఆ రెండు పార్టీలు ఏమీ చేయలేవన్నారు.

ఖమ్మం తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్సీ, పార్టీ ప్రధాన కార్యదర్శి తక్కళ్లపల్లి రవీందర్‌రావు అధ్యక్షతన బుధవారం సమన్వయకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మాజీ లోక్‌సభ సభ్యుడు నామ నాగేశ్వరరావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే హరిప్రియ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో రాష్ట్రంతో పాటు ఖమ్మం జిల్లా అన్ని విధాలా అభివృద్ధి చెందిందన్నారు. ప్రస్తుతం ఇక్కడి ముగ్గురు మంత్రుల దృష్టి ప్రజా సేవ కంటే సంపాదనపైనే ఉందని విమర్శించారు.

బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల గురించి చెప్పుకునేందుకు ఎన్నో అంశాలు ఉన్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వంలో మాత్రం పరిస్థితి శూన్యంగా ఉందని వ్యాఖ్యానించారు.



చట్టసభల్లో మహిళలు, బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని తెలంగాణ తొలి అసెంబ్లీ సమావేశాల్లోనే కేసీఆర్ తీర్మానం చేసి కేంద్రానికి పంపించారని గుర్తుచేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, ప్రతి ఏటా రూ.20 వేల కోట్ల నిధులు కేటాయిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చి అమలు చేయలేదని విమర్శించారు.

ప్రస్తుత ప్రభుత్వం విద్యార్థుల ఫీజులు చెల్లించడం లేదని, యువతకు ఉద్యోగాలు లేవని, రైతులు పండించిన పంటల కొనుగోళ్లు పూర్తిగా నిలిచిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు.

వచ్చే ఎన్నికల నాటికి ఎంపీ, ఎమ్మెల్యే స్థానాలు పెరుగుతాయని, యువతకు, మహిళలకు మరిన్ని అవకాశాలు లభిస్తాయని తెలిపారు. బీఆర్ఎస్ కూడా యువత, మహిళలకు మరింత ప్రాధాన్యం ఇస్తుందని పేర్కొన్నారు.

ఎన్నికల్లో పార్టీ అధినేత కేసీఆర్ ఎవరికి టిక్కెట్ ఇచ్చినా క్రమశిక్షణ, ఐకమత్యంతో పనిచేసి ఉమ్మడి జిల్లాలో 10కి 10 స్థానాలు గెలుచుకునేలా కృషి చేయాలని గులాబీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో పార్టీ నాయకులు దిండిగల రాజేందర్, కూరాకుల నాగభూషణం, ఆర్జేసీ, ఖమర్, పగడాల నాగరాజు, మంజుల, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## మెటాలో భారీగా
# ఉద్యోగుల తొలగింపు
### వర్క్ ఫ్రమ్ హోమ్ అంటూనే సడన్‌గా లేఆఫ్స్




న్యూఢిల్లీ, నేటిధాత్రి:
ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటాలో ఉద్యోగుల తొలగింపులు

12 లో

# ట్రంప్ దూకుడుకు సెనెట్ కళ్లెం
### యుద్ధ అధికారాలను పరిమితం చేస్తూ తీర్మానం

వాషింగ్టన్, నేటిధాత్రి:
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇరాన్‌పై ఆయన దూకుడు ప్రవర్తనకు అమెరికా సెనెట్ కళ్లెం వేసింది. అధ్యక్షుడి యుద్ధ అధికారాలను పరిమితం చేసే తీర్మానానికి తాజాగా ఆమోదం లభించింది.

12 లో



# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక



గురువారం 21-05-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 48 రూ॥ 6.00

# అక్షర ప్రగతి పథంలో

## నేటిధాత్రి






పదునైన అక్షరం, చైతన్యవంతమైన భావం ఈ సమాజానికి అవసరమని, కలం, కాగితం చేత పట్టుకొని **"నేటిధాత్రి"** పత్రిక ప్రయాణం ప్రారంభించి **"22 వసంతాలు".**

తెలంగాణా ఉద్యమాన్ని తన భుజాల మీద మోస్తూ ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ముందుకు సాగుతోంది. ఉద్యమం కోసం **"నేటిధాత్రి"** తనకు తాను సర్వస్వం త్యాగం చేసింది.

తెలంగాణా కోసం, ఆత్మ గౌరవం కోసం, తెలంగాణ ఆస్తిత్వం కోసం **"నేటిధాత్రి"** అక్షర పోరాటం ముందుండి చేసింది. ఇప్పుడు తెలంగాణ వికాసం కోసం సాగుతోంది. ప్రజా గొంతుకై నిటారుగా నిలబడుతోంది.

అందుకు **"నేటిధాత్రి"** కోసం ఎందరో **ఆత్మీయులు, శ్రేయోభిలాషులు, స్నేహితులు, సన్నిహితులు, సమాజ సేవకులు, మేధావులు, వ్యాపారులు, అధికారులు** ఇలా అన్ని రంగాలకు చెందిన సేవాతత్పరులు చేయూతనందిస్తూ వచ్చారు. వాళ్లందరికీ అక్షరాభివందనాలు, కృతజ్ఞతలు.

ఈ మీ సహకారం ఎల్లప్పుడూ ఉండాలని **"నేటిధాత్రి"** పత్రిక **22 వసంతాల** సందర్భంగా మీ అందరి సహాయ, సహకారాలతో మరింత ముందుకు సాగేలా ఆశీర్వదించాలని...

**అక్షర వేడుకతో...**

మీ
**కట్టా శివ సుబ్రహ్మణ్యం**
CEO, నేటిధాత్రి9 TV
డైరెక్టర్, ధాత్రి గ్రూప్స్

మీ
**కట్టా రాఘవేందర్ రావు**
చీఫ్ ఎడిటర్ - నేటిధాత్రి
CEO, ధాత్రి గ్రూప్స్

# కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలి

## ఏఐఎఫ్ టి యు రాష్ట్ర నాయకుడు చంద్రగిరి శంకర్



**భూపాలపల్లి, నేటిధాత్రి:** పెట్రోల్, డీజిల్ డీజిల్ గ్యాస్ పెంచిన ధరలు తగ్గించాలని ఏఐఎఫ్ టి యు రాష్ట్ర నాయకుడు చంద్రగిరి శంకర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పేద ప్రజల నడ్డి విరిచే విధంగా పెట్రోల్, డీజిల్ ,గ్యాస్ ధరలను అమాంతం పెంచేయడం దుర్మార్గమన్నారు. పెట్రోలు, డీజిల్ రేట్లు పెరగడం వలన రవాణా చార్జీలు పెరిగి నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశానంటే ప్రమాదం ఉందన్నారు. రోజువారి ఖర్చులు పెరిగి సామాన్య ప్రజల బతుకు భారంగా మారి అర్ధాకలితో అలమట్టించే రోజులు పునరావృత్తం అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు చాలీచాలని జీతాలతో బతుకుతున్న ప్రజలపై భారాలు మోపే ప్రభుత్వాలను గద్దె దింపితే తప్ప ప్రజల బతుకులు మారవన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి అధిక ధరలను నియంత్రించి ప్రజలపై భారాలు తగ్గించాలన్నారు. వారు డిమాండ్ చేశారు

# ధాన్యం కొలుగోలు కేంద్రాల్లో రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**భూపాలపల్లి, నేటిధాత్రి:** ధాన్యం కొనుగోలులో అక్రమాలకు పాల్పడి రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే రైస్ మిల్లులను సీజ్ చేయడంతో పాటు పోలీస్ కేసులు నమోదు చేస్తామని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హెచ్చరించారు. భూపాలపల్లి ఎమ్మెల్యే బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్‌లతో కలిసి గణపురంలోని లక్ష్మి గణపతిరైస్ మిల్, భూపాలపల్లి మండలం గొర్లవేదులోని వెంకటేశ్వర ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం దిగుమతి జరుగుతున్నప్పటికీ రైతులకు ట్రక్ షీట్‌లు ఇవ్వకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కాంటా పూర్తయ్యిన వెంటనే రైతులకు ట్రక్ షీట్‌లు ఇవ్వాలని, ఆలస్యం ఎందుకు జరుగుతోందని సంబంధిత అధికారులను ప్రశ్నించారు. ట్రక్ షీట్‌లు ఇవ్వకుండా ధాన్యాన్ని మిల్లులకు తరలించడం సరైన విధానం కాదని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలులో రైతులను ఎట్టి పరిస్థితుల్లోనూ ముంచరాదని, ఇటువంటి చర్యల వల్ల జిల్లాకు చెడ్డ పేరు వస్తుందని స్పష్టం చేశారు. అక్రమాలకు పాల్పడితే ఎవరినీ వదిలిపెట్టమని, మిల్లులను సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు న్యాయం జరిగే విధంగా పనిచేస్తే పూర్తి సహకారం ఉంటుందని, కానీ అక్రమాలను సహించబోమని తెలిపారు. గత ఎనిమిదేళ్లుగా జరుగుతున్న దోపిడీ పద్ధతులు ఇకపై కొనసాగకుండా తక్షణమే సరిచేసుకోవాలని సూచించారు. అన్ని కొనుగోలు కేంద్రాలలో రైతులకు ట్రక్ షీట్‌లు ఇవ్వడం తప్పనిసరి చేయాలని, దీనిపై జిల్లా యంత్రాంగం పర్యవేక్షణ పెంచాలని ఆదేశించారు. వర్షాలు వస్తే రైతులు ఇబ్బందులు పడతారని మిల్లర్లు హామలిని పెంచి దిగుమతి వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారి కిరణ్ కుమార్, డీఎం రాములు, సహకార అధికారి వాలియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ వేళ అప్రమత్తం.. పశువుల అక్రమ రవాణాకు చెక్.

## అనుమానిత వాహనాలపై కఠిన నిఘా.. శాంతినగర్ వద్ద ప్రత్యేక చెక్ పోస్ట్ ఏర్పాటు





**అనంతగిరి, నేటిధాత్రి:** బక్రీద్ పండుగ నేపథ్యంలో పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు అనంతగిరి మండల పరిధిలోని శాంతినగర్ నేషనల్ హైవే ప్రాంతంలో పోలీసులు ప్రత్యేక చెక్‌పోస్ట్ ఏర్పాటు చేశారు. చెక్‌పోస్ట్ వద్ద వెళ్లే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ అనుమానాస్పద రవాణాపై నిఘా కొనసాగిస్తున్నారు. చెక్‌పోస్ట్ ఏర్పాటును పట్టణ సీఐ శివశంకర్ స్వయంగా పరిశీలించి పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేశారు. అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు కూడా అనుమానాస్పద కార్యకలాపాలపై సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సుధీర్ కుమార్, ఏఎస్సై జానీ మియా, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టలో రూ.100 కోట్ల అభివృద్ధి పనులకు ఈనెల 23న సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన



**యాదగిరిగుట్ట, నేటిధాత్రి:** యాదగిరిగుట్ట టెంపుల్ సిటీ అభివృద్ధిలో భాగంగా సుమారు రూ. 100 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఈ నెల 23న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. ఉదయం 9:37 గంటలకు ముఖ్య అతిథిగా హాజరుకానున్న సీఎం వివిధ ప్రాజెక్టులకు ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భాగంగా టెంపుల్ సిటీలో నిర్మించనున్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వేద పాఠశాలకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. అదేవిధంగా మరో నాలుగు అభివృద్ధి పనులకు కూడా ప్రారంభ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సమాచారం. కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి ఈ సందర్భంగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఆధ్యాత్మిక, అభివృద్ధి కార్యక్రమాలు ఒకే వేదికపై జరగనున్న నేపథ్యంలో ఈ కార్యక్రమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఏర్పడింది. ఈ కార్యక్రమానికి భక్తులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆలయ నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

# వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాల్సిందే "సుప్రీంకోర్టు"



**డెస్క్, నేటిధాత్రి:** బహిరంగ ప్రదేశాల నుంచి వీధి కుక్కలను తరలించాలన్న ఆదేశాలను సవరించాలంటూ దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టేసింది. గతేడాది నవంబర్లో లో తాము ఇచ్చిన ఉత్తర్వుల్లో ఎలాంటి మార్పులేదని స్పష్టం చేసింది. వీధి కుక్కల దాడుల సమస్య ఆందోళనకర స్థాయికి చేరుకుందని పేర్కొంది. ఆస్పత్రులు, బస్టాండ్లు, విద్యా సంస్థల సమీపం నుంచి కుక్కలను షెల్టర్లకు తరలించాలని తేల్చిచెప్పింది. గత కొన్ని రోజుల ముందు యాదాద్రి భువనగిరి జిల్లాలో వీధి కుక్కలు బాలుడి కనుగొడ్డు తీసిన సంగతి తెలిసిందే.

# పరకాలలో మెడికల్ షాపుల బంద్



**పరకాల, నేటిధాత్రి:** రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ షాపుల యజమానులు చేపట్టిన బంద్‌కు మద్దతుగా పరకాల పట్టణంలోని మెడికల్ దుకాణాలు బుధవారం స్వచ్ఛందంగా మూతపడ్డాయి. ఆన్‌లైన్ మందుల విక్రయాలు, ఫార్మసీ రంగానికి సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం ఈ బంద్ నిర్వహిస్తున్నట్లు తెలిసింది. పట్టణంలోని ప్రధాన ప్రాంతాల్లో మెడికల్ షాపులు మూతపడటంతో సాధారణ రద్దీ తగ్గింది. అత్యవసర అవసరాల కోసం వచ్చిన ప్రజలు మందులు లభించక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొద్దిచోట్ల మాత్రమే అత్యవసర సేవలు అందుబాటులో ఉన్నట్లు సమాచారం. ఫార్మసీ రంగానికి సంబంధించిన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని వ్యాపార వర్గాలు కోరుతున్నాయి.

# పొన్నారం అన్నదాతల ఆగ్రహం



## వడ్ల బస్తాలకు నిప్పు పెట్టి రైతుల నిరసన

**మంచిర్యాల, నేటిధాత్రి:** మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం పొన్నారం గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రంలో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యం, మిల్లర్ల దోపిడీకి నిరసనగా ఆగ్రహోదగ్రులైన రైతులు కొనుగోలు కేంద్రంలోని ధాన్యం బస్తాలకు నిప్పు పెట్టి తమ నిరసనను తెలియజేశారు. ఐకేపీ సెంటర్‌కు ధాన్యం తీసుకొచ్చి నెల రోజులు గడుస్తున్నా ఇంతవరకు తూకం వేయడం లేదని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అసలు ఈ కొనుగోలు సెంటర్ ఏర్పాటు కొరకు కలెక్టర్ ఆఫీస్ చుట్టూ 15 రోజుల పాటు పోరాటం చేసి సాధించుకున్నామని, తీరా సెంటర్ తెరిచాక కూడా తమకు కష్టాలు తప్పడం లేదని వారు మండిపడ్డారు. ఇది ప్రజా ప్రభుత్వమని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు తీవ్రంగా మోసపోతున్నారని ఆరోపించారు. ఒకవైపు సకాలంలో తూకాలు వేయకపోగా, మరోవైపు మిల్లర్లు దందాలకు పాల్పడుతూ రైతులను నిలువునా దోచుకుంటున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నియమ నిబంధనల ప్రకారం 40 కిలోలు జోకవలసిన సంచిని 41 కిలోలుగా జోగుతూ.. మళ్లీ అందులో తరుగు, రాళ్లు ఉన్నాయనే సాకుతో బస్తాకు 38 కిలోలుగానే లెక్కిస్తున్నారని, ఇలా ప్రతి బస్తాకు మూడు కిలోల చొప్పున కటింగ్ చేస్తూ అన్యాయం చేస్తున్నారని రైతులు ధ్వజమెత్తారు. మిల్లర్ల అక్రమ దందాకు వ్యతిరేకంగా కొనుగోలు కేంద్రంలో రైతులు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. వెంటనే స్పందించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, రైతులను నష్టపరుస్తున్న మిల్లర్ల దందాను అంతం చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, మిల్లింగ్ దోపిడీపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని పొన్నారం రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# మైనర్ ని పెళ్లి చేసుకున్న కానిస్టేబుల్

## మైనర్ బాలికను వివాహం చేసుకున్న కానిస్టేబుల్.. పలు సెక్షన్ల కింద కేసు నమోదు!



**యాదగిరిగుట్ట, నేటిధాత్రి:** యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన ట్రాఫిక్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న నాయిని అనిల్ కుమార్ గౌడ్.. ఈ నెల 9వ తేదీన అనంతగిరి మండలానికి చెందిన మైనర్ బాలికను రహస్యంగా అర్ధరాత్రి వివాహం చేసుకున్నాడు. చట్టాన్ని కాపాడాల్సిన పోలీసులే అధిక కట్నం ఆశతో మైనర్ బాలికలను వివాహం చేసుకోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఘటనపై హుజూర్ నగర్ పోలీస్ స్టేషన్లో శిశు సంక్షేమ శాఖ అధికారులు ఫిర్యాదు చేయగా.. అనిల్ గౌడ్ పై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

# కళ్ళు పోతున్నాయి



## నరకంగా మారిన రాత్రి ప్రయాణం...ప్రమాదాలకు ప్రధాన కారణం ఎల్ఈడీ లైట్లు....సగం లైట్ స్టిక్కర్ నిబంధన జాడలేదులి....

**యాదగిరిగుట్ట, నేటిధాత్రి:** రాత్రి 7గంటల తరువాత వాహనాలు నడపాలంటేనే భయమేస్తోంది. ఎదురొచ్చే వాహనాల రాజుణ లైట్స్ వల్ల కళ్ళు కనిపించకుండపోతున్నాయికొత్తగా వచ్చే వాహనాలు కొత్తగా ఎల్ఈడి లైట్స్ తో వస్తున్నాయి. ఆర్టీవో అధికారుల పర్యవేక్షణ కరువు. నియంత్రణ జాడ ఎక్కడ లేదు. గతం లో వాహనాల హెడ్ లైట్ కు సగం వరకు బ్లాక్ స్టిక్కర్ ఉండాలి అన్న నిబంధన ఉండేది.. అసలు ఆ రూల్ వుందో తీసేసారో కూడా తెలియట్లేదు . ఎల్ఇడి లైట్ ల వలన ఎదురుగా వచ్చే వాహనాలు కనబడక....కళ్ళు మసకబారి ఏమీ కనపడకుండా పోయి. ప్రమాదాలు జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి, కనుక సంబంధిత అధికారులు వాహనాల హెడ్ లైట్స్ ల కు వస్తున్న శ్రీవం లైట్స్ గురించి చర్య తీసుకొని కనీసం హెడ్ లైట్ల కు సగం వరకు బ్లాక్ స్టిక్కర్ కానీ, బ్లాక్ పెయింట్ కానీ వేయాలనే రూల్ ను పునరుద్దరించాలి అని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నా.

# ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటుచేసుకోవాలి

## నేరాల నియంత్రణలో ప్రజ లు భాగస్వాములు కావాలి....సీఐ సుధాకర్ రెడ్డి....




**శాయంపేట, నేటిధాత్రి:** శాయంపేట మండలంలో పలు గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సిఐ సుధాకర్ రెడ్డి ప్రజలను కోరా రు. బుధవారం మండలం లోని ప్రగతి సింగారం గ్రామం లో బోనపల్లి రఘుపతి రెడ్డి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రూపాయలు 25 వేల విలువైన నాలుగు సోలార్ సిసి కెమెరాలు కోసం విరా ళాలు అందజేశారు. అదేవి ధంగా రాజుపల్లి గ్రామంలో సర్పంచ్ లక్ష్మణరావు ఉప సర్పంచ్ రాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు తిరుపతిరావు మరియు గ్రామ సభ్యుల సహకారంతో రూ. 25 వేల విలువైన నాలుగు సోలార్ సీసీ కెమెరాల కోసం సీఐ సుధాకర్ రెడ్డి, ఎస్సై పరమేష్ సమక్షంలో సీసీ కెమెరాల డెమోన్స్ట్రేషన్ నిర్వహిం చారు. సిఐ మాట్లాడుతూ నేరాల నియంత్రణలో భాగ స్వాములు కావాలని అన్నా రు ఈ కార్యక్రమంలో ఎస్సై పరమేష్, గ్రామ పెద్దలు, ప్రజ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# టంగుటూరును ముంచెత్తుతున్న టిప్పర్ల దుమ్ము

## వారం రోజులుగా ప్రజల నరకయాతన....దుమ్ముతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న చిన్నారులు, వృద్ధులు అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆగ్రహం....



**శంకర్‌పల్లి, నేటిధాత్రి:** శంకర్‌పల్లి మండలం టంగుటూరు గ్రామంలో టిప్పర్ లారీల రాకపోకలు గ్రామ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. గత వారం రోజులుగా గ్రామంలో నిరంతరం తిరుగుతున్న టిప్పర్ల వల్ల భారీగా దుమ్ము ఎగిసిపడుతూ గ్రామమంతా దుమ్ముతో కప్పుకుపోతున్న పరిస్థితి నెలకొంది. దీంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ప్రతిరోజూ పదుల సంఖ్యలో టిప్పర్ లారీలు గ్రామం గుండా వెళ్తుండటంతో రోడ్లపై మట్టి పేరుకుపోయి, వాహనాలు వెళ్లిన ప్రతిసారి దుమ్ము మేఘాల్లా ఎగురుతోంది. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అస్తమా, అలర్జీ సమస్యలు మరింత పెరుగుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్లలోకి, దుకాణాల్లోకి, వంటగదుల్లోకి దుమ్ము చేరడంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. టిప్పర్ లారీలు అతివేగంగా ప్రయాణించడం మరో సమస్యగా మారింది. చిన్నపిల్లలు రోడ్డు దాటే సమయంలో ప్రమాదం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. టిప్పర్లపై టార్పాలిన్ కవర్లు వేయకుండా మట్టి తరలించడం, రోడ్లపై నీటిని చల్లకుండా వాహనాలను నడపడం వల్లే ఈ సమస్య తీవ్రంగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. వారం రోజులుగా సమస్య కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రవాణా శాఖ, పోలీసు శాఖ, పంచాయతీ అధికారులు వెంటనే స్పందించి గ్రామంలో నీటి చల్లింపు చర్యలు చేపట్టాలని, టిప్పర్ల వేగాన్ని నియంత్రించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనాలపై చర్యలు తీసుకోవాలని టంగుటూరు గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# భూపాలపల్లి లో మెడికల్ షాప్ ల బంద్ సంపూర్ణం



## మందుల షాపులు బంద్ చేసి నిరసన తెలిపిన యజమానులు

**భూపాలపల్లి, నేటిధాత్రి:** ఆన్‌లైన్ ఫార్మసీల అక్రమ కార్యకలాపాలు, కార్పొరేట్ సంస్థల విపరీతమైన డిస్కౌంట్లు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు నిరసనగా రాష్ట్రవ్యాప్త ఫార్మాస్యూటికల్ ట్రేడర్స్, కెమిస్ట్‌లు డ్రగ్ డిస్ట్రిబ్యూటర్ల సంఘం నిరసన తెలుపడం జరుగుతుందని జిల్లా అధ్యక్షుడు వి శ్రీనివాస్ అన్నారు జిల్లా కేంద్రంలోని మందుల షాపు యజమానులు కెమిస్ట్రీ అండ్ డ్రగ్ హిస్టరీ ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ వారి పిలుపుమేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మందుల షాపుల యజమానులు అందరూ షాపులు బంద్ చేయడం జరిగింది కరోనా సమయంలో ఆన్లైన్లో మందులు కొనుగోలు చేయొచ్చని ప్రభుత్వం ఒక జీవోను జారీ చేసింది అదే జీవో ఇప్పటికీ కొనసాగుతుంది 18 సంవత్సరాలు నిండిన వారి నుండి 60 సంవత్సరాల వయసు ఉన్నవారు ప్రతి ఒక్కరు ఆన్లైన్లో మందులు కొంటున్నారు దానితో వారి ఆరోగ్యాలు ఖరాబ్ అవుతున్నాయి ఆస్పత్రి డాక్టర్స్ పర్యవేక్షణలో మందులను కొనుగోలు చేసి మందులు వాడాలి కానీ ప్రజలు వారికి ఇష్టం వచ్చినట్టు మందులను ఆన్లైన్లో కొనుగోలు చేసి వాడుతున్నాడు దానివల్ల వారి ఆరోగ్యాలు కరాబ్ అవుతున్నాయి అలాగే చిన్న పిల్లలకు జ్వరం జలుబు వచ్చిన ఆన్లైన్లో జ్వరం సిరప్ గాని స్థానికలు గాని ఆన్లైన్లో కొంటున్నారు దానివల్ల చిన్న పిల్లలు అనారోగ్య పాలు అవుతున్నారు కావున కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆన్లైన్ మందుల వ్యాపారాన్ని బందు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను అని వారు అన్నారుఈ కార్యక్రమంలో డ్రగ్ హిస్టరీ కెమిస్ట్రీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వి శ్రీనివాస్ జనరల్ సెక్రెటరీ రామకృష్ణారావు కోశాధికారి రమేష్ గౌరవ అధ్యక్షుడు తౌటం ప్రభాకర్ సదానందం తదితరులు పాల్గొన్నారు

# 9 ఏళ్ల వయసులోనే పర్వతారోహణలో అరుదైన ఘనత సాధించిన విహాన్ రామ్





**మంచిర్యాల, నేటిధాత్రి:** స్థానిక నారాయణ హై స్కూల్‌కు చెందిన 9 ఏళ్ల విద్యార్థి జతోత్ విహాన్ రామ్ పర్వతారోహణలో విశేష ప్రతిభ కనబరుస్తూ అరుదైన రికార్డులు సృష్టిస్తున్నాడు. 2026 మే నెల ప్రారంభంలో ఆస్ట్రేలియాలోని అత్యంత ఎత్తైన మౌంట్ కోసియస్కో శిఖరాన్ని (2,228 మీటర్లు) విజయవంతంగా అధిరోహించాడు. అంతకుముందు 2024 అక్టోబర్ 7న హిమాచల్ ప్రదేశ్‌లోని పతాల్సు శిఖరాన్ని (4,250 మీటర్లు), 2025 జనవరి 15న టాంజానియాలోని కిలిమంజారో పర్వతంలోని గిల్మాన్స్ పాయింట్ (5,685 మీటర్లు) చేరుకుని తన సాహసాన్ని చాటుకున్నాడు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి' అనే సందేశంతో పాటు ఫిట్ ఇండియా స్ఫూర్తిని ప్రచారం చేస్తూ ప్రపంచంలోని ప్రధాన శిఖరాలను అధిరోహిస్తున్న విహాన్ రామ్, ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ మరియు ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించాడు. ఈ సందర్భంగా నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ జనరల్ మేనేజర్ గోపాల్ రెడ్డి, డీజీఎం వెంకటరమణ రెడ్డి, ఏజీఎం చైతన్య రావు అతడిని శాలువాతో సత్కరించి మెమొంటో అందజేశారు. పాఠశాల ప్రిన్సిపల్ స్రవంతి మాట్లాడుతూ చిన్న వయసులోనే విహాన్ రామ్ సాధించిన విజయాలు నేటి విద్యార్థులకు ఆదర్శమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఈ చాంప్స్ ఆర్ అండ్ డి స్వాతి లక్ష్మీ, కో-ఆర్డినేటర్ శ్వేత, జోనల్ అనాలసిస్ట్ రాజేందర్ కుమ్మరి, అకడమిక్ డీన్ వెంకటస్వామి, వైస్ ప్రిన్సిపాల్ సంధ్యారాణి, ఏఓ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# పంట వ్యర్థాలను కాల్చొద్దు



## వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి

**పరకాల, నేటిధాత్రి:** పంట వ్యర్థాలను కాల్చడం వల్ల పర్యావరణంతో పాటు ప్రజల ఆరోగ్యానికి తీవ్ర నష్టం కలుగుతుందని రైతులు అలాంటి చర్యలకు దూరంగా ఉండాలని పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి విజ్ఞప్తి చేశారు.నడికూడ మండలం కంఠాత్మకూర్ గ్రామ సమీపంలో నిన్న జరిగిన రోడ్డు ప్రమాదం బాధాకరమని,పంట వ్యర్థాల దహనం వల్ల ఏర్పడిన పొగ వాహనదారులకు ఇబ్బందులు కలిగించి ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందన్నారు.పంట వ్యర్థాలను కాల్చడం వల్ల వెలువడే పొగ,విషవాయువులు గాలిలో కలిసిపోవడంతో కాలుష్యం పెరుగుతుందని,ప్రజలు శ్వాసకోశ సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉందని తెలిపారు.అలాగే భూమిలోని ముఖ్యమైన సూక్ష్మ జీవులు,పోషకాలు నశించి భూసారం తగ్గిపోతుందని పేర్కొన్నారు.రైతులు పంట వ్యర్థాలను కాల్చకుండా రోటవేటర్‌తో భూమిలో కలియదున్ని డీకంపోజర్లు చల్లడం ద్వారా సేంద్రియ ఎరువు తయారు చేసుకోవచ్చని సూచించారు. ఈ విధానం ద్వారా ఎకరాకు సుమారు రూ.300 ఖర్చుతో భూమి సారాన్ని పెంచుకోవచ్చని తెలిపారు.

# వృథాగా తాగునీరు..
# పట్టించుకోని అధికారులు!



**జైపూర్, నేటిధాత్రి:**
జైపూర్ మండల పరిధిలోని ముదిగుంట గ్రామస్తులకు తాగునీరు అందించే ప్రధాన వాటర్ ట్యాంకు వద్ద మెయిన్ పైపులైన్‌కు అమర్చిన పంపు కులాయి మరమ్మతులకు గురై తాగునీరు విపరీతంగా వృథా అవుతోంది. కులాయిని ఆన్, ఆఫ్ చేసే 'కీ' పూర్తిగా పాడైపోవడంతో.. ట్యాంకు నింపుతున్న సమయంలో లీటర్ల కొద్దీ నీరు వృథాగా రోడ్డు పాలు అవుతోంది. ఒకవైపు వేసవి కాలంలో నీటిని పొదుపుగా వాడుకోవాలని ప్రచారం చేస్తున్న అధికారులు.. కళ్లెదుటే ఇంతలా తాగునీరు వృథాగా పోతున్నా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిరంతరం నీరు కారుతుండటంతో ఆ ప్రాంత పరిసరాలన్నీ బురదమయంగా మారి,పక్కనే ఉన్న నాలీ ఏటి కాలువను తలపిస్తోంది.కాబట్టి గ్రామ పంచాయతీ అధికారులు వెంటనే స్పందించి,తక్షణమే కొత్త కులాయిని అమర్చి తాగునీటి వృథాను అరికట్టాలని ముదిగుంట గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# కొండపైన వర్తక
# సంఘాన్ని రద్దు చేయాలి



**యాదగిరిగుట్ట, నేటిధాత్రి:** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం సమీపంలోని కొండపైన దుకాణాల వర్తక సంఘాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ "మన గుడి మన వ్యాపారం" పేరిట యాదాద్రి పరిరక్షణ కమిటీ నిరసనకు దిగింది కమిటీ సభ్యులు, ప్రజలు, యువకులు కొండపైన కొబ్బరికాయలు విక్రయిస్తూ నిరసన వ్యక్తం చేశారు వర్తక సంగం పేరుతో నిర్వహిస్తున్న దుకాణాలను రద్దు చేసి టెండర్ల ద్వారా దుకాణాలను కేటాయించాలని డిమాండ్ చేశారు దీంతో పోలీసులు నిరసనకారులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు ఆలయ అభివృద్ధి సమయంలో కొండపై తొలగించిన దుకాణాల ను వర్తక సంఘం పేరిట ఏర్పాటు చేసి కొన్నాళ్లగా టెండర్లు వేయకుండా రెన్యువల్ చేస్తున్నారని కమిటీ సభ్యులు ఆరోపించారు.

# సీఎం రేవంత్ రెడ్డి
# చిత్రపటానికి పాలాభిషేకం



## దళిత సంఘాల నాయకులు..

**వీణవంక, నేటిధాత్రి:** వీణవంక మండల కేంద్రంలో రెండో విడత దళిత బంధు నిధుల మంజూరు విషయమై ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి కి శ్రీధర్ బాబుకి మరియు సంక్షేమ శాఖ మాత్యులు అట్లూరి లక్ష్మణ్ కుమార్ గారికి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం అలాగే మన హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడిదల ప్రణవ్ బాబు చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వల్బపూర్ సర్పంచ్ అందె శ్రీమతి కుమార్ మరియు రామకృష్ణాపూర్ సర్పంచ్ శ్రీ వేణి రాజు అలాగే మండల దళిత నాయకులు జీడి తిరుపతి పర్ల పల్లి తిరుపతి అంబాల రాజేష్, అంబాల చంతన్, అంబాల శ్రీను పులి ప్రకాష్ , కొలుగూరి అనిల్ ,రాచేపల్లి చందర్ సమ్మయ్య, సదయ్య తదితరులు పాల్గొన్నారు .

# ఫిర్యాదులపై పారదర్శకంగా
# విచారణ చేపట్టాలి

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్
- చెన్నరావుపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించిన సీపీ





నర్సంపేట,నేటిధాత్రి:
పోలీస్ స్టేషన్ అధికారులు పారదర్శకంగా ఫిర్యాదుల విచారణ నిర్వహించి భాదితులకు బాసటగా నిలవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ తెలిపారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఈస్ట్ జోన్ పరిధిలోని చెన్నరావుపేట పోలీస్ స్టేషన్ ను పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ బుధవారం సందర్శించారు చేశారు. ఉదయాన్నే చెన్నరావుపేట పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ పోలీస్ కమిషనర్ కు మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ రిసెప్షన్, ఐటీ సిబ్బంది, ఇతర పోలీస్ సిబ్బంది పనితీరును సీపీ సిబ్బందిని పని తీరును అడిగి తెలుసుకన్నారు. స్టేషన్ నిర్వహణకు సంబంధించిన రికార్డులతో పాటు, రౌడీ షీటర్లు, అనుమానితుల రికార్డులు, ప్రస్తుతం పెండింగ్ కేసుల రికార్డ్ లకు సీపీ తనిఖీ చేశారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ స్టేషన్ సిబ్బంది సమస్యలను అడిగి తెలుకున్నారు.పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి కానిస్టేబుల్ గ్రామాలను సందర్శించి శాంతి భద్రతలకు సంబంధించిన సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు, ప్రతి గ్రామస్తుడు తప్పని సరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించే విధంగా ట్రాఫిక్ రూల్స్ పై అవగహనా కల్పించాలన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకై ముందస్తు చర్యలు తీసుకోవాలని,అక్రమ ఇసుక రవాణా, పాఠశాలల పరిసరాల్లో పోగాకు ఉత్పత్తుల విక్రయాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహారించాలని పోలీస్ కమిషనర్ అధికారులు, సిబ్బందికి తెలిపారు.ఈ తనిఖీల్లో నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, నెక్కొండ సిఐ శ్రీనివాస్ చెన్నరావుపేట, నెక్కొండ ఎస్.ఐలు రాకేష్ రెడ్డి, మహేందర్ వున్నారు.

# శంకర్‌పల్లిలో శాంతియుతంగా
# కొనసాగిన మెడికల్ షాపుల బంద్

## మెడికల్ షాపులు స్వచ్ఛందంగా మూసివేత.....ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగిస్ట్ పిలుపుతో నిరసన....



**శంకర్‌పల్లి, నేటిధాత్రి:** దేశవ్యాప్తంగా ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగిస్ట్ ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం శంకర్‌పల్లిలో మెడికల్ షాపులు స్వచ్ఛందంగా మూతపడ్డాయి. ఈ బంద్ కార్యక్రమం శాంతియుత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది. శంకర్పల్లి మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు యంసాని ప్రకాశ్ గుప్తా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక మెడికల్ షాపుల యజమానులు, ఫార్మసీ వ్యాపారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆన్‌లైన్ మెడిసిన్ విక్రయాల నియంత్రణ, ఫార్మసీ రంగ పరిరక్షణ వంటి డిమాండ్లతో ఈ బంద్ చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. బంద్ సందర్భంగా శంకర్‌పల్లి ప్రధాన రహదారులు, మార్కెట్ ప్రాంతాల్లోని మెడికల్ షాపులు పూర్తిగా మూసివేయబడ్డాయి. అయితే అత్యవసర సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా కొంతమంది అవసరమైన మందులను అందుబాటులో ఉంచినట్లు సమాచారం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా యంసాని ప్రకాశ్ గుప్తా మాట్లాడుతూ, ఫార్మసీ రంగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. వ్యాపారుల హక్కుల పరిరక్షణ కోసం అవసరమైతే భవిష్యత్తులో మరిన్ని ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని
# సందర్శించిన పిఎసిఎస్ చైర్మన్



**నడికూడ, నేటిధాత్రి:** మండల కేంద్రంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన మాదారం పిఎసిఎస్ చైర్మన్ నల్లెల లింగమూర్తి.ఈ సందర్బంగా మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యం మొత్తం కొనుగోలు కేంద్రాలకు తీసుకువెళ్లి మద్దతు ధర పొందాలని సూచించారు, అలాగే రైతులను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో డీఎస్ఓ వజీర్, డిపి సదానందం,సీఈఓ రాజేందర్,నవీన్,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# దివంగత 28 న మాజీ ఎమ్మెల్యే సురవరం
# ప్రతాపరెడ్డి జయంతి వేడుకలలో

## కవులు సాహితీవేత్తలు జర్నలిస్టులు పాల్గొనాలి....మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**వనపర్తి, నేటిధాత్రి:**
వనపర్తి జిల్లా కేంద్రంలో ఈనెల 28న దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో వనపర్తి మొదటి ఎమ్మెల్యే గోల్కొండ దిన పత్రిక సంపాదకులు సురవరం ప్రతాపరెడ్డి 130 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని ,జిల్లాలోని సాహితీవేత్తలు,కవులు,రచయిత లు కళాకారులు విలేకరులు అధిక సంఖ్యలో పాల్గొనాలని, ఉదయం 10 గంటల నుండి రెండు గంటల వరకు వేడుకలు ఉంటాయని మాజి మంత్రి నిరంజన్ రెడ్డి ఆయన నివాసంలో ఏర్పాటు విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. అనంతరం పుస్తకాల ఆవిష్కరణ ఉంటుందని అన్నారు .
సురవరం ప్రతాపరెడ్డి సేవలు తెలంగాణ రాష్ట్రం సమాజం ఆమోదించదగినవని సాహిత్య న్యాయవాద రంగంలోఆయన విశేష కృషి చేశారని కొనియాడారు. దళితులను బలహీనవర్గాలను సమాజానికి ఎదురొడ్డి నిలిచేలా తెలంగాణకు ఆదర్శప్రాయంగా నిలిచారని అన్నారు.
విలేకరి వృత్తిలో ఉన్నవారు సురవరం ప్రతాపరెడ్డిని మార్గదర్శిగా తీసుకోవాలని హితవుపలికారు. వనపర్తి లో సురవరం ప్రతాపరెడ్డి పేరున బీ ఆర్ ఎస్ ప్రభుత్వంలో నూతన గ్రంథాలయం నిర్మాణం, కాంస్యవిగ్రహం ఏర్పాటు చేశామని చెప్పారు. రెండవ అంతస్తు నిర్మాణంలో డిజిటల్ గ్రంథాలయం ఏర్పాటు చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. ప్రతాపరెడ్డి జయంతి వేడుకల సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి స్వీయ రచన మన కల నిజం పుస్తకావిష్కరణ ఉంటుందని అనంతరం సురవరం సాహిత్య,రాజకీయ, జీవిత విశేషాలపై పలువురు వక్తలు ప్రసంగిస్తారని సాహితీ వేదిక సభ్యులు ఎన్.బలరాం తెలిపారు. ఈ సమావేశంలో సాహితీ కళావేదిక జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ డాక్టర్ వీరయ్య సభ్యులు బైరోజు చంద్రశేఖర్ మీడియా సెల్ ఇంచార్జి నందిమల్ల అశోక్ బీ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ స్టార్ రహీం తోట శ్రీను జోహెబ్ తదితరులు పాల్గొన్నారు విలేకరులకు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి తోట మామిడి పండ్లు పంపిణీ చేశారు

# నేటి యువత గంజాయి, మారకద్రవ్యాలకు బానిస కావొద్దు.



**కల్వకుర్తి, నేటిధాత్రి:** నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో బుధవారం నాడు ఎస్పీ ఆదేశాల మేరకు అవగాహన సదస్సును నిర్వహించారు . టాస్కఎస్పై రామ్లాల్ వారి టీం తో సహా మారకద్రవ్యాలపై యువత అప్రమత్తంగా ఉండాలని ఎవరైనా గంజాయి మొక్కలను పెంచినట్టయితే వారికి సమాచారం అందించాలని యువత బానిసై ఎన్నో దారుణాలకు ఒడిగడుతున్నారని ప్రజలు వీటి గురించి తెలుసుకొని వారి యొక్క పిల్లలని కాపాడుకోవాలని ఈ గంజాయిని వాడడం ద్వారా నరాల్లోకి రక్తంలో కలిసి ఊపిరిదితులు చెడిపోవడం, ఈ మత్తు దాదాపు 30 గంటలు ఉంటుందని దాని ద్వారా వాళ్ళు ఏం చేస్తారో వారికే తెలియదని మద్యపానం కన్నా హానికరమని తెలిపారు. ఎవరైనా ఈ మొక్కలను పెంచిన, గంజాయిని అమ్మిన వారికి సమాచారం అందించాలని లేదా 100కు డయల్ చేసి సమాచారాన్ని అందించాలని ప్రజలకు ఈ కార్యక్రమం ద్వారా అవగాహన కలిగించారు.

# పెట్రోల్ బంకులో ధాన్యం కొనుగోల్...

## నాలుగు నెలలుగా పెట్రోల్ డీజిల్ అమ్మకాలు బంద్....సొంత వ్యాపారాలకు నెలవుగా హెచ్ పి పెట్రోల్ పంప్...!!



**కేసముద్రం, నేటిధాత్రి:** పెట్రోల్ పంప్ ప్రాంగణంలో అధికారిక అనుమతి లేకుండా ధాన్యం కొనుగోలు చేయడం నడవడం నిబంధనలకు విరుద్ధమే.పెట్రోల్ బంకులు అత్యంత ప్రమాదకరమైన, పేలుడు సంభవించే ప్రాంతాలు( ఐ రిస్క్ జోన్) కాబట్టి, అక్కడ కస్టమర్ల రాకపోకలకు ఆటంకం కలిగించేలా ధాన్యం నిల్వ చేయడం లేదా కొనుగోలు జరపడం భద్రతా పరంగా నిబంధనలను ఉల్లంఘించడమే అవుతుంది.కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని కేసముద్రం విలేజ్ దర్గా సమీపంలో ఉన్న హెచ్పి సిఎల్ పెట్రోల్ పంప్ నిర్వాహకులు పెట్రోల్ డీజిల్ నాలుగు నెలలుగా అమ్మకాలు నిలిపివేసి వాహనదారులకు సేవలు అందించాల్సిన పెట్రోల్ పంపులు సొంత వాణిజ్యనముదాయంగా మార్చేసిన తీరు కళ్ళకు కట్టినట్టు కనపడుతుంది, పెట్రోల్ బంకుల్లో ఇంధన విక్రయాలు నిలిపివేసి, నిబంధనలకు విరుద్ధంగా ధాన్యం కొనుగోలు కేంద్రంగా మార్చడం పూర్తిగా చట్టవిరుద్ధం మరియు అత్యంత ప్రమాదకరం. ఇది హెచ్‌పిసిఎల్ హెచ్పిసిఎల్ డీలర్‌షిప్ ఒప్పందాన్ని మరియు అగ్నిమాపక భద్రతా నిబంధనలను తీవ్రంగా ఉల్లంఘించడం అవుతుందని పలువురు భావిస్తున్నారు. నాలుగు నెలలుగా ఇంధన అమ్మకాలు నిలిపివేసి, పేరు పెట్రోల్ పంపు ఉన్నట్టుగా ఉత్తుత్తి



పెట్రోల్ పంపు గా హెచ్ పి పెట్రోల్ పంపు పేరు మారు మ్మోగుతుందని ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. పెట్రోల్ బంకులో పెట్రోల్ విక్రయాలు జరగాలని ఇలా సొంత వ్యాపారాలకు వినియోగించుకోవడం ధాన్యం కొనుగోలుకు వాడుతుంటే అది డీలర్‌షిప్ రద్దుకు దారితీసే తీవ్రమైన ఉల్లంఘన అవుతుందని పలువురు భావిస్తున్నారు. హెచ్ పి సి ఎల్ సేల్స్ ఆఫీసర్ మరియు సివిల్ సప్లైస్ అధికారులు ( డి ఎస్ ఓ) పెట్రోల్ బంక్ లో పెట్రోల్ విక్రయాలు జరపకుండా సొంత లాభాలు అర్జించేందుకు వ్యాపార సముదాయంగా మార్చడం పై అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని ప్రజలు వాహనదారులు కోరుకుంటున్నారు. ఒక పెట్రోల్ పంపులో నిబంధనలకు విరుద్ధంగా ఇంధన అమ్మకాలు నిలిపివేసి, ఇతర వ్యాపారాలు (ధాన్యం కొనుగోలు వంటివి) చేయడం చట్ట విరుద్ధమైన పనులని ప్రజలు భావిస్తున్నారు. ఈ అక్రమాలకు పాల్పడిన నిర్వాహకులపై అధికారులు స్పందించి వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా పెట్రోల్ డీజిల్ అమ్మకాలు జరిగేలా చర్యలు చేపట్టాలని వాహనదారులు ప్రజలు కోరుకుంటున్నారు.

# ప్రతి సమస్యను పరిష్కరిస్తాం..
# అభివృద్ధిలో ప్రతీకగా తీర్చిదిద్దుతాం..



## బీరంగూడ, అమీన్పూర్ డివిజన్ల లో సుడిగాలి పర్యటన.....త్వరలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన....పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి...



**పాటన్‌చేరు, నేటిధాత్రి:** అమీన్పూర్, బీరంగూడ డివిజన్ల పరిధిలోని ప్రతి కాలనీని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం అమీన్పూర్, బీరంగూడ డివిజన్ల పరిధిలోని తులసివనం కాలనీ,



భ్రమరాంబిక నగర్ కాలనీ, ఏ ఆర్ బృందావన్ కాలనీ, కె ఎస్ ఆర్ కాలనీ, అంజనాద్రి కాలనీ, టైలర్ కాలనీ, ఎన్ ఎస్ ఎల్ కాలనీ, ఎన్ బి ఆర్ కాలనీ, ఇక్రిశాట్ కాలనీలలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మలపాండురంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్, అమీన్పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, వివిధ శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ పర్యటించారు. నేరుగా ప్రజలు, ఆయా కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులతో సమావేశమై క్షేత్రస్థాయిలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా సీసీ రోడ్లు, యూజీడీలు, విద్యుత్, తాగు నీరు తదితర అంశాలపై చర్చించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను నివేదిక రూపంలో తనకు అందించాలని ఆదేశించారు. ఇందుకు అనుగుణంగా నిధులు కేటాయించి నిర్దేశించిన గడువుగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని,అమీన్పూర్ పరిధిలో దశాబ్దాల కాలంగా అపరిష్కృతంగా ఉన్న మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపెట్టడంతో పాటు.. ప్రతి ఇంటికి తాగునీరు అందిస్తున్నామని తెలిపారు. నూతన కాలనీలకు సైతం అందించేందుకు ఇప్పటికే ప్రణాళికలుపూర్తయ్యాయని,కాలనీలలో ప్రభుత్వ స్థలాలు పార్కులు కబ్జాలు గురికాకుండా కృషి చేస్తున్నట్లు,పారిశుద్ధ్య విషయంలో ప్రజలకు ఇబ్బందులకు తలెత్తకుండా నూతన సిబ్బందిని సైతం నియమిస్తున్నట్లు తెలిపారు.నూతన కాలనీలు ఏర్పడడంతో విద్యుత్ డిమాండ్ పెరిగిందని.. ఇందుకు అనుగుణంగా నూతన సబ్ స్టేషన్లతోపాటు పవర్ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నట్లు,ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు మాట్లాడటం తన నైజం అని.. మిగతా సమయం ప్రజల అభివృద్ధి సంక్షేమ ప్రధాన లక్ష్యమని,అభివృద్ధిలో ప్రజలు సైతం భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం చేయకూడదని.. అవసరమైన నిధులు అందించేందుకు తాను సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. అతి త్వరలో బీరంగూడలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. తమ సమస్యల పరిష్కారానికి నేరుగా ఎమ్మెల్యేనే స్వయంగాతమ కాలనీలకు రావడం పట్ల ఆయా కాలనీల ప్రతినిధులు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు బాలరాజు, కృష్ణ, యూనుస్, ఇంజనీరింగ్ విభాగం ఈఈ సురేష్ డిఈ వెంకటరమణ, జలమండలి డిజిఎం శివకుమార్, విద్యుత్ శాఖ ఏడి సంజీవ్, మాజీ ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్మశానవాటిక, ఆశూర్ ఖానాపై అక్రమ కబ్జా...



**జహీరాబాద్, నేటిధాత్రి:** న్యాల్‌కల్ మండలం రుక్మాపూర్ గ్రామంలో కొన్ని రోజుల క్రితం ఒక వెంచర్ నిర్వాహకులు కొన్ని సమాధులను, ఆశూర్ ఖానాను కూల్చివేసి, ఆ స్థలాన్ని అక్రమంగా కబ్జా చేయడానికి ప్రయత్నించారు.?బారిస్టర్ అసదుద్దీన్ ఒవైసీ తక్షణ స్పందన ఈ ఘటనపై సమాచారం అందిన వెంటనే ఏఐఎంఐఎం అధినేత, ఎంపీ బారిస్టర్ అసదుద్దీన్ ఒవైసీ తక్షణమే స్పందించారు:?వక్ఫ్ బోర్డ్ సీఈఓతో మాట్లాడిన ఒవైసీ: ఆయన తెలంగాణ వక్ఫ్ బోర్డ్ సీఈఓ తో మాట్లాడి, ఈ విషయంపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. స్థానిక నాయకత్వానికి ఆదేశాలు: జహీరాబాద్ మజ్లిస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అథర్ అహ్మద్‌తో ఫోన్‌లో మాట్లాడి, వక్ఫ్ బోర్డు ఇన్‌స్పెక్టర్‌తో కలిసి క్షేత్రస్థాయికి వెళ్లి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఘటన స్థల పరిశీలన – తహశీల్దార్‌కు ఫిర్యాదు మజ్లిస్ అధ్యక్షుడు మహమ్మద్ అథర్ అహ్మద్, వక్ఫ్ బోర్డు ఇన్‌స్పెక్టర్ సాబిర్ హుస్సేన్ కలిసి రుక్మాపూర్ గ్రామాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. అనంతరం వారు న్యాల్‌కల్ మండలం తహశీల్దార్‌ను కలిసి చర్చించారు:ఖితపూర్వక ఫిర్యాదు: ఘటనపై తహశీల్దార్‌కు అధికారికంగా లిఖితపూర్వక ఫిర్యాదు అందజేశారు.?జాయింట్ సర్వేకు డిమాండ్: వక్ఫ్ బోర్డు మరియు రెవెన్యూ శాఖల ఆధ్వర్యంలో సదరు భూమిపై జాయింట్ సర్వే (ఉమ్మడి సర్వే) నిర్వహించాలని డిమాండ్ చేశారు. తహశీల్దార్ హామీ: తహశీల్దార్ స్పందిస్తూ.. వీలైనంత త్వరలోనే రెండు శాఖల అధికారులతో కలిసి జాయింట్ సర్వే నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. పోలీసులకు ఫిర్యాదు – కఠిన చర్యలకు డిమాండ్ ?తహశీల్దార్‌తో సమావేశం అనంతరం, వక్ఫ్ ఇన్‌స్పెక్టర్ సాబిర్ హుస్సేన్, మజ్లిస్ అధ్యక్షుడు మహమ్మద్ అథర్ అహ్మద్ కలిసి హద్నూర్ సబ్ ఇన్‌స్పెక్టర్ ( ఎస్సై ) ను కలిశారు.?"పవిత్ర స్థలాలు, వక్ఫ్ భూములను ధ్వంసం చేసి, అక్రమ కబ్జాలకు పాల్పడిన నిందితులపై చట్టప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవాలి" అని వారు పోలీసులను డిమాండ్ చేశారు.?ప్రతినిధి బృందంలో పాల్గొన్న వీరితో పాటు షేక్ ఇలియాస్ (జాయింట్ సెక్రటరీ) ఫర్హాన్ ఖాద్రీ ఆసిఫ్ (హద్నూర్)యూనుస్ వక్ఫ్ బోర్డు అధికారిక సర్వేయర్ మరియు ఇతర స్థానిక నాయకులు పాల్గొన్నారు,

# ఝరాసంగం మెడికల్ షాపుల బంద్




**జహీరాబాద్, నేటిధాత్రి:** రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ షాపుల యజమానులు చేపట్టిన బంద్‌కు మద్దతుగా ఝరాసంగం మండలంలోని మెడికల్ దుకాణాలు బుధవారం స్వచ్ఛందంగా మూతపడ్డాయి. ఆన్‌లైన్ మందుల విక్రయాలు,ఫార్మసీ రంగానికి సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం ఈ బంద్ నిర్వహిస్తున్నట్లు తెలిసింది. పట్టణంలోని ప్రధాన ప్రాంతాల్లో మెడికల్ షాపులు మూతపడటంతో సాధారణ రద్దీ తగ్గింది. అత్యవసర అవసరాల కోసం వచ్చిన ప్రజలు మందులు లభించక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొద్దిచోట్ల మాత్రమే అత్యవసర సేవలు అందుబాటులో ఉన్నట్లు సమాచారం. ఫార్మసీ రంగానికి సంబంధించిన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని వ్యాపార వర్గాలు కోరుతున్నాయి.

# రసాయన శాస్త్రంలో కేత స్వరూపకు పీహెచ్.డీ.

**పాటన్‌చేరు, నేటిధాత్రి:**



హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని కేత స్వరూప డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'చాల్కోన్ కలిపిన పిరిడిన్-పిరిమిడిన్, 1,2,4-ఆక్సాడయాజోల్ కలిపినఇండోలిజైన్-థయాడయాజోల్ ఉత్పన్నాల రూపకల్పన, సంశ్లేషణ, జీవ మూల్యాంకనం'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు.

ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చిత్తలూరి సుధాకర్ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ స్వరూప చేసిన డాక్టరల్ పరిశోధన, ముఖ్యంగా క్యాన్సర్ చికిత్సలో, ఆశాజనకమైన వైద్యపరమైన అనువర్తనాలు కలిగిన నూతన రసాయన సమ్మేళనాల అభివృద్ధిపై దృష్టి సారిస్తుందన్నారు.

ఈ పరిశోధనలో భాగంగా, డాక్టర్ స్వరూప ఔషధపరంగా ముఖ్యమైన రసాయన నిర్మాణాలను ఏకీకృతం చేయడం ద్వారా జీవశాస్త్రపరంగా ప్రాముఖ్యత కలిగిన రెండు శ్రేణుల సమ్మేళనాలను రూపొందించి, సంశ్లేషించినట్టు తెలిపారు. సంశ్లేషించిన ఈ సమ్మేళనాలను ఎన్ఎంఆర్ స్పెక్ట్రోస్కోపీతో సహా ప్రామాణిక విశ్లేషణాత్మక పద్ధతులను ఉపయోగించి నిర్మాణాత్మకంగా వర్గీకరించి, తదనంతరం వాటి జీవ క్రియాశీలతను మూల్యాంకనం చేశారన్నారు. అనేక సమ్మేళనాలు ప్రోత్సాహకరమైన ఫలితాలను కనబరిచాయని, భవిష్యత్తు ఔషధ అభివృద్ధికి వాటి సామర్థ్యాన్ని సూచిస్తున్నాయని వివరించారు. ఈ అధ్యయనం ఔషధ రసాయన శాస్త్ర రంగానికి విలువైన అంతర్దృష్టులను అందిస్తుందని, క్యాన్సర్ చికిత్స కోసం సమర్థవంతమైన చికిత్సా ఏజెంట్ల అభివృద్ధికి కొత్త మార్గాలను తెరుస్తుందన్నారు. డాక్టర్ స్వరూప సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులుఅభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# స్వచ్ఛంద సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న శాంతి ఫౌండేషన్ చైర్మన్,

## తెలంగాణ రాష్ట్ర భీమ్ ఆర్మీ చీఫ్ సిద్దు రావణ్... మనం గొప్ప పనులు చేయలేము... కానీ గొప్ప ప్రేమతో చిన్న పనులు చేయగలం....మదర్ థెరిస్సా గారి స్ఫూర్తితో.....



**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ మండలం మాణిక్ ప్రభు వీధిలో గత కొంతకాలంగా నోటికి క్యాన్సర్ తో పోరాడుతూ మహేష్ అనే వ్యక్తి మరణించారు ఇంటి పెద్ద దిక్కు మరణించడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్న ఆ కుటుంబానికి శాంతి ఫౌండేషన్ ఆసరాగా ఉంటుందని నిరుపేదల కోసం శాంతి ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని శాంతి ఫౌండేషన్ చైర్మన్, తెలంగాణ భీమ్ ఆర్మీ చీఫ్ సిద్దు రావణ్ మహేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేయడం జరిగింది కడుబీద పరిస్థితిలో ఉన్న మహేష్ బిడ్డలకి చదువుతో పాటు ఆడబిడ్డ పెళ్లికి సుకన్య సమృద్ధి యోజన పథకం ప్రకారం ఆడబిడ్డ పెళ్లికి కావలసిన ఆర్థిక సహాయ సహకారాలు అందజేస్తానని ఈ సందర్భంగా తెలియజేయడం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బుద్ధిష్ట సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు సుభాష్, భీమ్ సైనికులు రాంచందర్, బాలరాజు, ధనరాజ్ శ్రీకాంత్ నాని భాను ప్రసాద్ ,సందీప్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్ల ఫైనల్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

## లబ్ధిదారుల ఆందోళనపై మాజీ సర్పంచ్....ఫోరం అధ్యక్షుడు జగదీశ్వర్....



**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని ఝరాసంగం, కోహిర్, జహీరాబాద్, న్యాల్కల్, మొగుడంపల్లి మండలాల్లో ఇళు లేని పేదలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఫైనల్ బిల్లులు సకాలంలో విడుదల కావడం లేదని బాధితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఝరాసంగం మండల్ మాజీ సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు జగదీశ్వర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుండి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందుతున్నప్పటికీ, లబ్దిదారులు తమకు నచ్చిన విధంగా ఇళ్ల నిర్మాణం చేపడుతూ అదనపు ఖర్చులు భరించాల్సి వస్తోందన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నుంచి రావాల్సిన బాకాయలను వెంటనే విడుదల చేస్తే వారికి కొంత ఊరటనిచ్చినట్టవుతుందని పేర్కొన్నారు. గతంలో ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు వేగంగా విడుదలయ్యేవని, ప్రస్తుతం నెలలు గడిచినా ఫైనల్ బిల్లులు అందకపోవడంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. నిర్మాణ పనులు పూర్తి చేసినప్పటికీ బిల్లుల జాప్యం కారణంగా అప్పుల భారంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ లబ్దిదారులకు అదనంగా రూ.6 లక్షల సాయం అందిస్తామని ఇచ్చిన హామీని కూడా అమలు చేయాలని జగదీశ్వర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని కోరారు.

# 45 రోజుల్లో రైతు భరోసా అంటూ హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తోంది

## 50 రోజులు గడిచినా పూర్తి స్థాయిలో రైతు భరోసా చెల్లింపులు లేవు... కేసీఆర్ హయాంలో రైతులకు గౌరవం, భరోసా ఉండేదని రైతులు గుర్తు చేసుకుంటున్నారు.....బీఆర్ఎస్ నాయకుడు భూక్య జంపన్న.....




**ములుగు, నేటిధాత్రి:** ఎన్నికల సమయంలో రైతులకు పెద్ద ఎత్తున హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు ఆ హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ ములుగు జిల్లా నాయకుడు భూక్య జంపన్న తీవ్ర స్థాయిలో విమర్శించారు. 45 రోజుల్లో రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించినప్పటికీ, నేటికీ 50 రోజులు గడిచినా పూర్తి స్థాయిలో రైతులకు డబ్బులు అందలేదని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం కేవలం రెండు ఎకరాల వరకే రైతు భరోసా చెల్లించి, మిగతా రైతులను నిరాశలోకి నెట్టిందన్నారు. రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల కోసం అప్పులు చేసి వ్యవసాయం చేస్తున్న ఈ సమయంలో ప్రభుత్వం సరైన సమయంలో పెట్టుబడి సాయం అందించకపోవడం రైతాంగంపై తీవ్ర ప్రభావం చూపుతోందని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం అంటూ కాంగ్రెస్ పార్టీ గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ, గ్రామీణ ప్రాంతాల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జంపన్న ఆరోపించారు. ఎన్నికల సమయంలో మాత్రమే రైతులు, వ్యవసాయం గుర్తుకు వస్తాయని, అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం రైతుల సమస్యలను పూర్తిగా విస్మరిస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకున్నారని గుర్తు చేశారు. రైతుబంధు పథకం ద్వారా ప్రతి సీజన్‌కు ముందుగానే రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయం జమ చేసి రైతులకు అండగా నిలిచారని తెలిపారు. అదేవిధంగా ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించి రైతు కుటుంబాలకు భరోసా కల్పించారని అన్నారు. ఈరోజు గ్రామాల్లో రైతులు కేసీఆర్ పాలనను గుర్తు చేసుకుంటూ, అప్పటి పరిస్థితులు బాగుండేవని చర్చించుకుంటున్నారని జంపన్న పేర్కొన్నారు. రైతులను ఆదుకున్న నాయకుడు కేసీఆర్ అని రైతులు ఇప్పటికీ భావిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చి రైతులను మోసం చేస్తోందని ఆరోపించిన ఆయన, వెంటనే రైతు భరోసా నిధులను రైతులందరికీ పూర్తి స్థాయిలో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతులను ఇబ్బందులకు గురి చేసే విధానాలను ప్రభుత్వం వెంటనే మార్చుకోవాలని, లేకపోతే రైతాంగం తరఫున పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# జహీరాబాద్‌లో నామినేటెడ్ పదవుల కోసం ముస్లిం నాయకులను పూర్తిగా విస్మరించారు.



**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలకు పైగా గడిచింది. ఇటువంటి పరిస్థితుల్లో, సంగారెడ్డి జిల్లా శాసనసభ నియోజకవర్గమైన జహీరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ నామినేటెడ్ పదవులలో ముస్లిం నాయకులకు ప్రాతినిధ్యం కల్పించడాన్ని పూర్తిగా విస్మరిస్తున్నారు. మరోవైపు, ఈ నియోజకవర్గంలో మైనారిటీలదే ఆధిపత్యం. అయినప్పటికీ, ఏ నామినేటెడ్ పదవిలోనూ ముస్లింలను నామినేట్ చేయకపోవడం పక్షపాతాన్ని చూపిస్తోంది. ఇది జహీరాబాద్ ముస్లింలలో ఆందోళన వాతావరణాన్ని సృష్టించగా, రాష్ట్ర ప్రభుత్వంపై మైనారిటీలలో అసంతృప్తి వ్యక్తమవుతోంది. మాజీ రాష్ట్ర మంత్రి, మాజీ ఎమ్మెల్సీ అయిన మహమ్మద్ ఫరీదుద్దీన్ మరణానంతరం, ఆయన యువ కుమారుడు, మాజీ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్ అయిన మహమ్మద్ తన్వీర్ రాజకీయ కార్యకలాపాలలో పాల్గొంటూ, ప్రజా సమస్యలను ధైర్యంగా విజయవంతంగా ప్రస్తావిస్తున్నారు. ఆయనకు ప్రజల పూర్తి మద్దతు లభించింది. ముస్లింలు వర్గాల్లో ఆయనకు ప్రజాదరణ ఉన్నప్పటికీ, ఆయనకు ఇప్పటివరకు ఏ నామినేటెడ్ పదవి ఇవ్వలేదు. అయితే, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆయనను తెలంగాణ పారిశ్రామిక సంస్థ చైర్మన్‌గా నామినేట్ చేశారు. పార్లమెంటరీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీలో చేరిన మహమ్మద్ తన్వీర్, జహీరాబాద్ ఎంపీ సురేష్ జహీర్ పి కుమార్ శిఖర్ విజయంలో కీలక పాత్ర పోషించారు. ఇలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీలో మైనారిటీలను విస్మరించడం ఆందోళన కలిగించే విషయం. వారిని పట్టించుకోకపోవడం పాపం. జహీరాబాద్ హిందూ-ముస్లిం జాతీయ ఐక్యతను ప్రోత్సహించే ప్రాంతం, మహమ్మద్ తన్వీరుద్దీన్‌కు హిందూ-ముస్లిం దళిత వర్గం మద్దతు ఉంది. అదే విధంగా, ఆయనకు ముస్లింల మద్దతు కూడా ఉంది. ఆయన తన సేవలను కూడా అందిస్తున్నారు. జహీరాబాద్‌లో మైనారిటీల విద్యా, ఆర్థిక వెనుకబాటుతనాన్ని అంతం చేయడానికి మహమ్మద్ తన్వీరుద్దీన్ తన సంకల్పాన్ని ప్రదర్శిస్తున్నారు. మహమ్మద్ తన్వీరుద్దీన్‌కు నామినేటెడ్ పదవి ఇవ్వాలని ముస్లింలు డిమాండ్ చేస్తున్నారు, లేకపోతే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మైనారిటీల నుంచి తీవ్ర ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు

# కుల గణన పై సుప్రీం కోర్టు తీర్పు స్వాగతిస్తున్నాం..

## డిసిసి అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్



**సిరిసిల్ల, నేటిధాత్రి:** జనగణనలో కులగణన లెక్కింపుకు సుప్రీం కోర్టు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం హర్షణీయం. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే కుల గణన నిర్వహించి ఎవరెంతో వారికంతా అనే సామాజిక న్యాయం తో ముందుకు పోతుంది. తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన మాదిరి దేశ వ్యాప్తంగా కుల గణన నిర్వహించాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. జన గణనలో కుల గణన చేస్తామని గతంలో 2025 ఏప్రిల్ 1 తేదీన కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ సాక్షిగా హామీ ఇచ్చి తరువాత వరుస సంఖ్య 13 లో బీసీల అంశం చేర్చలేదు. ఇటీవల ప్రధాని నరేంద్ర మోడీ హైదరాబాద్ పర్యటన రోజు మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంతరావు అమరన నిరాహార దీక్ష వరుస సంఖ్య 13 లో ఎస్సీ ఎస్టీ లతో పాటు బీసీ గణన లెక్కించాలని కోరడం జరిగింది. దేశంలో 80 కోట్ల మంది ఓబీసీల ఆత్మగౌరాన్ని కాపాడిన కోర్టుకు ధన్యవాదములు అన్నారు. కుల గణన వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్ సుప్రీం కోర్టు కొట్టివేయడం సామాజిక న్యాయానికి బలాన్నిచేదిగా ఉంది అన్నారు. జనగణనలో కులగణన లెక్కిస్తే సామాజిక న్యాయం జరుగుతుంది. కులగణన ద్వారా కచ్చితమైన లెక్కలున్నప్పుడే బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుంది. ప్రజా పాలన ప్రభుత్వంలో బలహీన వర్గాలకు న్యాయం చేయడానికి కులగణన నిర్వహించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల చేయడానికి చట్టం చేసి ఆ బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్ లో ఉంది, కేంద్ర ప్రభుత్వం బిల్లు ఆమోదింపచేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

# ఎన్ ఎస్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం




**మల్లంపల్లి, నేటిధాత్రి:** శంకర కంటి ఆసుపత్రి హైదరాబాద్ వారు నిర్వహించిన ఉచిత కంటి శిబిరానికి ప్రజలు పెద్ద ఎత్తున వచ్చినందుకు ట్రస్ట్ అధ్యక్షులు మహేష్ నాయక్ పత్తిపల్లి గారు వారిని అభినందించారు 20-5-2025 బుధవారం రోజున ములుగు జిల్లా మల్లంపల్లి మండలంలో ఎన్ ఎస్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి హైదరాబాద్ వారు నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు అందులో 56 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు అందులో 26 మందికి ఆపరేషన్ అవసరం అని నిర్ధారించి వారిని ట్రస్ట్ వారు ఏర్పాటు చేసిన ప్రత్యేకమైన బస్సులో హైదరాబాదు శంకర ఆసుపత్రికి తీసుకువెళ్లారు అక్కడ వారికి ఉచితంగా కంటి ఆపరేషన్ చేసి మరియు అద్దాలు సమకూర్చి మరియు ఉండడానికి వసతి భోజనం అన్నియు సమస్త వారు సమకూర్చుతారు మరియు ఆపరేషన్ అయిపోయిన తరువాత ప్రత్యేకమైన బస్సులో తిరుగు ప్రయాణం కూడా కల్పిస్తున్నాము ఇటువంటి మంచి కార్యక్రమానికి సహకరించిన ప్రజలందరికీ మరియు ఇంత మంచి సిబిరాన్ని అందించిన శంకర కంటి ఆసుపత్రి హైదరాబాద్ యాజమాన్యానికి ట్రస్ట్ చైర్మన్ మహేష్ నాయక్ పత్తిపల్లి గారు ధన్యవాదాలు తెలిపారు.

# పంట వ్యర్థాలు కాల్చొద్దు.. రైతులకు అవగాహన కల్పించిన దామెర ఎస్సై



**నడికూడ,నేటిధాత్రి:** దామెర పోలీస్ స్టేషన్ పరిధిలోని కంఠాత్మకూర్, రామకృష్ణాపూర్ గ్రామాల శివారులో బుధవారం దామెర ఎస్సై కొంక అశోక్ రైతులతో సమావేశమై పంట వ్యర్థాలను కాల్చవద్దని సూచించారు. పంట పొలాల్లో వ్యర్థాలను దహనం చేయడం వల్ల జరిగే రోడ్డు ప్రమాదాలు, పర్యావరణ కాలుష్యం,ప్రాణ నష్టం వంటి ప్రమాదాల గురించి రైతులకు వివరించారు. ఇటీవల జరిగిన ప్రమాద ఘటనలను దృష్టిలో ఉంచుకొని రైతులు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సూచించారు. ఈ కార్యక్రమంలో కంఠాత్మకూర్ గ్రామ సర్పంచ్ కొంగంటి తిరుపతి,రామకృష్ణాపూర్ సర్పంచ్ పెండ్లి లక్ష్మీ--రాజు పాల్గొన్నారు. రెండు గ్రామాల రైతులు కూడా పాల్గొని ఇకపై పంట పొలాల్లో వ్యర్థాలను కాల్చబోమని ఎస్సైకి హామీ ఇచ్చారు.

# పొగమంచు కారణంగా ఘోర రోడ్డు ప్రమాదం



## యువకుడు మృతి....ప్రమాదానికి కారణమైన వ్యక్తి పై కేసు నమోదు....

**నడికూడ, నేటిధాత్రి:** దామెర పోలీస్ స్టేషన్ పరిధిలోని నడికూడ మండలం రామకృష్ణాపూర్ గ్రామ శివారులో మంగళవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం రోడ్డు పక్కన ఉన్న మొక్కజొన్న పంట పొలాల్లో వ్యర్థాలకు మంటలు అంటుకోవడంతో పొగలు రహదారిపై వ్యాపించాయి,ఈ క్రమంలో నడికూడ గ్రామానికి చెందిన ఆకారపు క్రాంతికుమార్ (33) తన మోటార్ సైకిల్‌పై హన్మకొండ వైపు వెళ్తుండగా ఎదురుగా హన్మకొండ నుంచి కంఠాత్మకూర్ వైపు వస్తున్న బొలెరో ట్రాలీ వాహనం ఢీకొట్టింది వాహనాన్ని వెంకటాపూర్ పరకాల మం.. కు చెందిన ముక్కుల వినయ్ అతివేగంగా నడిపినట్లు సమాచారం. ప్రమాదంలో క్రాంతికుమార్ తలకు తీవ్ర గాయాలు కావడంతో ఘటన స్థలంలోనే మృతి చెందాడు. మృతుడి తండ్రి ఆకారపు సుధాకర్ ఫిర్యాదు మేరకు దామెర ఎస్సై కొంక అశోక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బర్దిపూర్ పీఠాధిపతులకు ప్రభుత్వ ఆహ్వానం..!

## మే 26న పుష్కరాలకు అవధూత గిరి




**జహీరాబాద్, నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సరస్వతి అంత్య పుష్కరాలకు సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్‌లోని శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ 1008 వైరాగ్యశిఖామణి అవధూతగిరి మహారాజ్ కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రత్యేక ఆహ్వానితులుగా ఆహ్వానించింది. ఈ పుష్కరాలు ఈసారి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం పుణ్యక్షేత్రంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. 2026 సంవత్సరానికి సంబంధించిన సరస్వతి అంత్య పుష్కరాలు మే 21న ప్రారంభమై జూన్ 1వ తేదీ వరకు మొత్తం 12 రోజుల పాటు జరగనున్నాయి. ఈ కార్యక్రమానికి మే 26న అవధూతగిరి మహారాజ్ హాజరుకానున్నారు. అవధూత గిరి మాట్లాడుతూ లోకకల్యాణార్థం ప్రభుత్వం నిర్వహిస్తున్న పుష్కరాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సరస్వతి మాత, గంగామాత దివ్య ఆశీస్సులు పొందాలని పీఠాధిపతి కోరారు.

# సంగారెడ్డి జిల్లాలో ఇద్దరు మహిళల అదృశ్యం..



**జహీరాబాద్, నేటిధాత్రి:** సంగారెడ్డి జిల్లాలో రెండు వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు మహిళలు అదృశ్యమైన ఘటనలు కలకలం సృష్టించాయి. జహీరాబాద్ మండలం హోతి(బి) గ్రామానికి చెందిన షరీఫా బేగం ఈ నెల 16న ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. ఆమె ఆచూకీ లభించకపోవడంతో భర్త ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మరోవైపు శివ్వంపేట మండలం మగ్దుంపూర్కు చెందిన మహేశ్వరి చర్చికి వెళ్తున్నానని చెప్పి వెళ్లి తిరిగి రాలేదు. భర్త ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇద్దరు మహిళల ఆచూకీ కోసం పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

# విత్తన బంతులు చల్లుతూ మొక్కలు నాటే కార్యక్రమం

## నీల్వాయిలో "ప్రకృతిమిత్ర" ఆధ్వర్యంలో ఘనంగా జీవ వైవిధ్య సదస్సు



**మంచిర్యాల, నేటిధాత్రి:** వేమనపల్లి మండలంలోని నీల్వాయి లో బుధవారం "ప్రకృతిమిత్ర " పర్యావరణ,సామాజిక సంస్థ ఆధ్వర్యంలో విత్తన బంతులు చల్లుతూ.. మొక్కలు నాటుతూ.. అందరికీ పర్యావరణం పై అవగాహన కలిగేలా వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవం(మే 22) పురస్కరించుకొని జీవవైవిధ్య వారోత్సవాల్లో భాగంగా ప్రకృతి మిత్ర పర్యావరణ సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వేమనపల్లి మండలంలోని నీల్వాయిలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ప్రకృతి మిత్ర వ్యవస్థాపకుడు,రాష్ట్రపతి అవార్డు గ్రహీత,రాష్ట్ర ప్రభుత్వ వాల్టా పర్యావరణ అథారిటీ సభ్యుడు గుండేటి యోగేశ్వర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నీల్వాయి సర్పంచ్ చెన్నూరు సమ్మయ్య తో పాటు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రకృతి మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొని స్థానికులకు,జీవ వైవిధ్యం,పర్యావరణం,అడవుల పై అవగాహన కల్పించారు.జీవవైవిధ్యానికి ఆధారమైన విత్తన బంతులను అటవీ అడవుల్లోకి వెళ్లి చల్లారు.వివిధ ప్రకృతి మిత్ర వస్తువులను ప్రదర్శించారు.ప్రకృతి పై అవగాహన కలిగించే కరపత్రాలను ఆవిష్కరించారు.మొక్కలు నాటి రక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా గుండేటి యోగేశ్వర్ మాట్లాడుతూ మానవునితో పాటు,జీవ వైవిధ్యం తోనే మానవ మనుగడ ఆధారపడి ఉందన్నారు.ఒక జీవి మనుగడ మరొక జీవిపై ఆధారపడి ఉండి ఆహార పగులు సుందించాలని కొనసాగడానికి దోహదపడుతుందన్నారు.పూర్వం జీవవైవిధ్యానికి కేంద్రంగా ఉన్న వేమనపల్లి మండలం నీల్వాయి, ప్రాణహిత,పరివాహక ప్రాంతం లో ఉన్న.గ్రామ ప్రజలు జీవవై విధ్యం, అడవుల రక్షణలో ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రతి పౌరుడు ప్రకృతిమితులుగా మారాలని పిలుపునిచ్చారు.సర్పంచ్ మాట్లాడుతూ ప్రకృతిమిత స్ఫూర్తితో నీల్వాయి గ్రామ పంచాయతీలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ ను నిర్మూలించడానికి గాను ప్రతి ఇంటికి అవసరమైన బట్ట సంచులను,త్వరలో స్టీలు పల్లాలను అందజేస్తారని ప్రకటించారు,ప్రకృతి మిత్ర కార్యక్రమాలకు తన వంతుగా సహకరిస్తానని అన్నారు.తన సొంత ఖర్చుతో కొనుగోలు చేసి అందజేయనున్నట్లు వెల్లడించారు.నీల్వాయి ఫారెస్ట్ రేంజ్ అధికారి హఫీజుద్దీన్ మాట్లాడుతూ ఇక్కడి అటవీ ప్రాంతం కొన్ని ఏళ్ల సంవత్సరాలుగా ఎంతో జీవవైవిధ్యాన్ని కలిగి ఉందని కలిగి ఉందని,దీనిని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.వేమనపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుమారస్వామి,ఎమ్. పి. ఓ.వెంకటేష్ లు మాట్లాడుతూ మాట్లాడుతూ మండల పరిధిలో ఇంకుడు గుంతల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రతి ఇంటిలో ఒక్కొక్క చెట్టు పెంచే విధంగా ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు.అటవీ అభివృద్ధి సంస్థ మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్ కుమార్ మాట్లాడుతూ అడవులు బాగుంటేనే మనుషులతో పాటు అన్ని రకాల జంతువులు తమ జీవ వైవిధ్యాన్ని కొనసాగిస్తూ మనుగడ సాధించగలరని వాటిని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ఈ సందర్భంగా నీల్వాయి రైతు వేదిక ఆవరణలో మొక్కలు నాటారు.అనంతరం నీల్వాయి అటవీ ప్రాంతంలో వివిధ రకాల విత్తనాలతో నల్లరేగడి మట్టి, పేడతో కలిపి చేసిన విత్తన బంతులను ఎంతో ఉత్సాహంగా వెదజల్లారు.ప్రకృతి మిత్ర ఆధ్వర్యంలో జరిగిన ఈ జీవవైవిధ్య దినోత్సవ సంబరాలు ఆద్యంతం పలువురి ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ప్రకృతి మిత్ర వ్యవస్థాపక అధ్యక్షులు గుండేటి యోగేశ్వర్,సర్పంచ్ చెన్నూరు సమ్మయ్య,ఎఫ్.ఆర్.ఓ హఫీజుద్దీన్,ఎమ్. పి. డి.ఓ కుమారస్వామి,మండల పంచాయతీ అధికారి పి.వెంకటేష్, తెలంగాణా అటవీ అభివృద్ధి సంస్థ(టీజీ ఎఫ్ డీసీ ) మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్, న్యాయవాది నటేశ్వర్, కాలుష్య నియంత్రణ మండలి కుమ్మరి కళాకారుడు రాజేంద్రప్రసాద్,రిటైర్డ్ ఎం.ఇ.ఓ దుర్గం రాజేశం గౌడ్,ప్రకృతిమిత్ర సభ్యులు మోతే శరత్ చంద్ర,ఎస్. రాజశేఖర్,టీజీ ఎఫ్ డీసీ సిబ్బంది శ్రీనివాస్,సంజీవ్,అటవీ శాఖ,ఆశా కార్యకర్తలు,రైతులు,మహిళలు , యువత,విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం




## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.అనిత

**మంచిర్యాల, నేటిధాత్రి:** గర్భధారణ పూర్వ,గర్భస్థ పిండ ప్రక్రియ నియంత్రణ లింగ ఎంపిక నిషేధ చట్టం 1994 ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.అనిత అన్నారు.బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశానికి హాజరై జిల్లాలో పని చేస్తున్న స్కానింగ్ కేంద్రాలు,స్త్రీ వైద్య నిపుణుల దగ్గర ఉన్న స్కానింగ్ మిషన్ల ద్వారా, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులలో ఉన్న స్కానింగ్ మిషన్ల ద్వారా అందిస్తున్న వైద్య సేవల పైన సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం,అడగడం చట్టరీత్యా నేరమని తెలిపారు.భేటీ బచావో బేటి పడావో కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని,ఇందులో భాగంగా గర్భిణీల పర్యవేక్షణ,అల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్ల పర్యవేక్షణ, తనిఖీలు,రికార్డులు,సి సెక్షన్ ఆడిట్,తల్లులకు మహిళా సంఘాలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం చేయాలని తెలిపారు.ప్రతి స్కానింగ్ సెంటర్ లో లింగ నిర్ధారణ పిసిపి యాంటీ యాక్ట్ పుస్తకము,స్కానింగ్ మిషన్ల వివరాలు ప్రదర్శించాలని, స్కానింగ్ కేంద్రంలో ఎలాంటి ఫోటోలు ఉండరాదని,స్కానింగ్ కు వచ్చే గర్భిణులకు సౌకర్యములు కల్పించాలని,లింగ నిర్ధారణ పైన అవగాహన కార్యక్రమాల గోడ ప్రతులను అతికించాలని, ఆసుపత్రి సర్టిఫికెట్లు,సేవల సంబంధిత రుసుముల వివరాలు గోడపై ప్రదర్శించాలని తెలిపారు.నూతన స్కానింగ్ మెషిన్ కొనడానికి ముందుగానే నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ తీసుకోవాలని, పాత మిషన్ తీసివేయాలన్నా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నుండి అనుమతి తీసుకోవాలని, మూసివేసిన స్కానింగ్ సెంటర్ లో ఉన్న పరికరాలు,యంత్రాలను విక్రయించినట్లయితే కొనుగోలు చేసిన వారి సమాచారం అందించాలని తెలిపారు.జిల్లాలో భ్రూణ హత్యల నివారణకు కమిటీ సభ్యులందరూ సహకారం అందించాలని తెలిపారు.స్కానింగ్ కేంద్రాలను సందర్శించి లోపాలు ఉన్న వారికి మెమోలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డా. అరుణశ్రీ,డా.శ్రీదేవి,డా.సుధాకర్, డా.అభినవ్,జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్,డి. పి. ఓ. ప్రశాంతి,సి హెచ్ ఓ వెంకటేశ్వర్లు,సీనియర్ అసిస్టెంట్ హారిక,వైద్యులు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం అన్లోడ్ ప్రక్రియను వేగవంతం చేయాలని రైస్ మిల్లర్లకు ఆదేశం.

## ఎస్సై పోచంపల్లి సతీష్



**చిట్యాల, నేటిధాత్రి:** యాసంగి సీజన్ ధాన్యం సేకరణలో భాగంగా చిట్యాల మండలంలోని పలు రైస్ మిల్లులను చిట్యాల ఎస్.ఐ పోచంపల్లి సతీష్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మిల్లులకు వస్తున్న ధాన్యం లారీలు, ట్రాక్టర్ల అన్లోడ్ ప్రక్రియను ఆయన స్వయంగా పరిశీలించారు.అనంతరం రైస్ మిల్లు యజమానులతో మరియు ధాన్యం దిగుమతి చేసే కూలీలతో ఎస్.ఐ గారు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన కీలక సూచనలు చేశారు:వేగంగా అన్లోడ్: రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని మిల్లుల వద్ద ఎక్కువ సేపు వేచి ఉండకుండా, వెంటనే అన్లోడ్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలి.రైతులకు ప్రాధాన్యత: ఎండ తీవ్రత దృష్ట్యా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని త్రాగు నీటి సదుపాయం ఏర్పాటు చేయాలని, వారిని అనవసరంగా వెయిట్ చేయించవద్దని మిల్లు యజమానులను ఆదేశించారు.సమన్వయం: కూలీలు, మిల్లు సిబ్బంది సమన్వయంతో పనిచేసి ధాన్యం దిగుమతి ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు.రైతుల ధాన్యం త్వరితగతిన అన్లోడ్ అయ్యేలా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులకు సహకరించాలని ఆయన స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాల దృష్ట్యా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ నిఘా ఉంచుతుందని ఈ సందర్భంగా ఎస్.ఐ తెలిపారు.

# నిరసన కార్యక్రమంలో పాలుగోన్నా కాంగ్రెస్ నాయకులు




**వీణవంక, నేటిధాత్రి:** పెరిగిన పెట్రోల్ మరియు డీజిల్ ధరలకు నిరసనగా కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమంలో పాల్గొన్నా మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్,అనంతరం భారీ ర్యాలీ గా ఎడ్ల బండిలో ఇందిరా చౌక్ నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు కొనసాగింది అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. నాలుగు రాష్ట్రలలో ఎన్నికలు ముగిసిన వెంటనే ధరల పెరుగు దల వల్ల సామాన్య ప్రజల పై తీవ్ర ప్రభావం పడుతుందని కేంద్ర ప్రభుత్వం తక్షణమే పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని లేనిపక్షంలో ప్రజలలో తీవ్ర వ్యతిరేకత ఏర్పడి బిజెపి ప్రభుత్వం గద్దె దిగే రోజులు దగ్గరలోనే ఉన్నాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి కంకణాల జగదీశ్వర్ రెడ్డి, చదువు జైపాల్ రెడ్డి, కట్కూరి ఉపేందర్, నర్సింహా రెడ్డి,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు,నిల్వ,రవాణా ప్రక్రియలను పకడ్బందీగా చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ కుమార్‌దీపక్



**మంచిర్యాల, నేటిధాత్రి:** వరి ధాన్యం కొనుగోలు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.బుధవారం జిల్లాలోని జైపూర్ మండలం రామారావుపేట లో గల రైస్ మిల్, కోటపల్లి మండలం సర్వాయిపేటలో గల గోదాం,వేమనపల్లి మండల కేంద్రంలో గల గోదాములను సందర్శించి ధాన్యం కొనుగోలు, నిల్వ,తరలింపు ప్రక్రియలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు.కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా త్రాగునీరు,నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు గోనె సంచులు,టార్పాలిన్ కవర్లు, తేమ యంత్రాలు,ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలు అందుబాటులో ఉంచాలని నిర్వాహకులకు సూచించారు.వరి ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చూడాలని,కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు,గోదాములకు తరలించాలని తెలిపారు.రైస్ మిల్లుల నిర్వాహకులు కొనుగోలు కేంద్రాలనుండి వచ్చిన ధాన్యాన్ని వేగంగా దిగుమతి చేసుకోవాలని, ఇందుకు అవసరమైన హమాలీల సంఖ్యను పెంపొందించుకోవాలని తెలిపారు.రైస్ మిల్లర్లు తమకు కేటాయించిన నిర్దేశిత లక్ష్యాలను పూర్తిస్థాయిలో త్వరగా సాధించే విధంగా అధికారుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.లారీల యజమానులు ధాన్యం తరలింపులో నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు.గోదాములకు తరలించిన ధాన్యాన్ని నిబంధనల ప్రకారం నిల్వ చేయాలని,తదుపరి ఆదేశాల ప్రకారం తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లాలో విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పిల్లలకు పౌష్టికాహారాన్ని సక్రమంగా అందించాలి



## అంగనవాడీలలో పిల్లల సంఖ్య పెంచాలి..... సర్పంచ్ పాలకి సురేష్...

**కోదాడ, నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గర్భిణీలకు, బాలింతలకు, చిన్నపిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని సక్రమంగా లబ్ధిదారులకు అందించాలని సర్పంచ్ పాలకి సురేష్ అన్నారు. మండల పరిధిలోని దొరకుంట గ్రామం లో అంగన్వాడి సెంటర్ ను సర్పంచ్ పాలకు సురేష్ విజిట్ చేసి రికార్డులను పరిశీలించి, గర్భిణి స్త్రీలకు పౌష్టికాహారం ఇవ్వడం జరిగింది. అనంతమైన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా ప్రజలకు పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందని ఆ పౌష్టికాహారాన్ని లబ్ధిదారులు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్, ఆయా, పిల్లల తల్లిదండ్రులు, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి ఫొటోతో గృహప్రవేశం చేసిన గందేపల్లి స్వప్న--సంతోష్ కుటుంబం

## ఇందిరమ్మ ఇల్లు అందించి ఆత్మగౌరవం నిలబెట్టారన్న లబ్ధిదారులు...ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు ప్రత్యేక కృతజ్ఞతలు...



**అయినవోలు, నేటిధాత్రి:** వర్ధన్నపేట నియోజకవర్గంలోని అయినవోలు మండల కేంద్రంలో ఇందిరమ్మ గృహ పథకం లబ్ధిదారులు గందేపల్లి స్వప్న--సంతోష్ దంపతులు తమ నూతన ఇంటి గృహప్రవేశ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును ముఖ్య అతిథిగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా గందేపల్లి స్వప్న మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఇంటి కోసం అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం దక్కలేదని తెలిపారు. అయితే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తనలాంటి పేద కుటుంబాన్ని గుర్తించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం వల్ల తమ ఆత్మగౌరవం నిలబడిందని పేర్కొన్నారు.అలాగే గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం వంటి సంక్షేమ పథకాల వల్ల తమ కుటుంబానికి ఎంతో మేలు జరిగిందని అన్నారు. ఉండేందుకు ఇల్లు కల్పించి తమ జీవితాల్లో వెలుగులు నింపిన ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు జీవితాంతం రుణపడి ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జాతీయ ఏకలవ్య అధ్యక్షుడు రాయపురం సాంబయ్య, గ్రామ సర్పంచులు, ఉపసర్పంచులు, పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యులు, బంధువులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# మొద్దు నిద్రలో కాంగ్రెస్ సర్కారు.. బొందపెట్టేందుకు ప్రజలతో ముందుకెళ్దాం: ఎంపీ వద్దిరాజు



**భద్రాచలం, నేటిధాత్రి:** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పదేళ్ల పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగంగా జరిగాయని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర విమర్శించారు. పాలకులు ప్రజా సమస్యల కంటే సొంత పనులపైనే దృష్టి పెట్టారని, పాత పనులకు రిబ్బన్లు కట్ చేయడానికే పరిమితమయ్యారని ఆరోపించారు. బుధవారం సాయంత్రం భద్రాచలంలో ఎమ్మెల్సీ, పార్టీ ప్రధాన కార్యదర్శి తక్కళ్లపల్లి రవీందర్ రావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భద్రాచలాన్ని దక్షిణ అయోధ్యగా పేర్కొంటూ మాట్లాడే కేంద్ర ప్రభుత్వం, ఆ ప్రాంత అభివృద్ధిపై మాత్రం దృష్టి పెట్టడం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ ఆదేశాల మేరకు భద్రాచలం అభివృద్ధి అంశాలను పలుమార్లు పార్లమెంటులో ప్రస్తావించినట్లు తెలిపారు. భద్రాచలం పరిసర ఐదు గ్రామాలను తెలంగాణలో కలపడం, రైల్వే మార్గాన్ని పొడిగించడం, కొత్తగూడెంను రైల్వే డివిజన్‌గా ప్రకటించడం, ఖమ్మం--కొత్తగూడెం--పాల్వంచ--భద్రాచలం మీదుగా బస్తర్ వరకు నాలుగు లైన్ల రహదారి నిర్మించాలని కేంద్రాన్ని డిమాండ్ చేసినట్లు వివరించారు.రైతులకు రుణమాఫీ అమలు కాకపోవడం, రైతుభరోసా అందకపోవడం, ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా జరగకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.రెండేళ్ల కాంగ్రెస్ పాలనతో ప్రజలు విసిగిపోయారని, "రేవంత్ పోవాలి -- కేసీఆర్ రావాలి" అనే నినాదం ప్రజల్లో బలంగా వినిపిస్తోందన్నారు. మొద్దు నిద్రలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజల సహకారంతో గద్దె దించేందుకు బీఆర్ఎస్ శ్రేణులు అంకితభావంతో పనిచేయాలని ఎంపీ వద్దిరాజు పిలుపునిచ్చారు.



# మాజీ ఐఅండ్‌పీఆర్ డైరెక్టర్ రాజమౌళిని పరామర్శించిన ఎంపీ వద్దిరాజు, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి



**ఖమ్మం, నేటిధాత్రి:** తెలంగాణ సమాచార, పౌర సంబంధాల శాఖ మాజీ డైరెక్టర్ రాజమౌళి ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్న నేపథ్యంలో బీఆర్ఎస్ నాయకులు ఆయనను పరామర్శించారు. బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు ఖమ్మం అడ్వకేట్స్ జేఏసీ చైర్మన్ బిచ్చాల తిరుమలరావుతో కలిసి బుధవారం మధ్యాహ్నం ఖమ్మంలోని జమ్మిబండ ప్రాంతంలో ఉన్న శ్రీరక్ష హాస్పిటల్ రిహాబ్ విభాగంలో చికిత్స పొందుతున్న రాజమౌళిని పరామర్శించారు.ప్రముఖ వైద్యుడు డాక్టర్ జీ. వెంకటేశ్వర్లు (జీవీ) పర్యవేక్షణలో రాజమౌళి వైద్య సేవలు పొందుతున్నట్లు తెలుసుకున్న నాయకులు, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా త్వరగా కోలుకుని పూర్తి ఆరోగ్యంతో ప్రజల మధ్యకు రావాలని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు, బిచ్చాల తిరుమలరావు ఆకాంక్షించారు.

# మోసపూరితం.. టెట్రా ప్యాక్‌లో వోడ్కాపై కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:** చిన్న పిల్లలు తాగే ఫ్రూట్ జ్యూస్‌లు, మిల్క్ షేక్‌ల తరహాలో టెట్రా ప్యాక్‌లు, సాచెట్లలో వోడ్కా లిక్కర్‌ను విక్రయించడంపై సుప్రీంకోర్టు బుధవారంనాడు తీవ్ర ఆక్షేపణ తెలిపింది. ఇది వినియోగదారులను, అభం శుభం తెలియని చిన్నారులను తప్పుదారి పట్టించడమే అవుతుందని పేర్కొంది. ఇది 'మోసపూరితం' అని పేర్కొంటూ దీనిపై వివరణ ఇవ్వాలంటూ కేంద్ర ప్రభుత్వానికి, పలు రాష్ట్రాల ఎక్సైజ్ శాఖలకు నోటీసులు జారీ చేసింది. కమ్యూనిటీ ఎగైనెస్ట్ డ్రంకెన్ డ్రైవింగ్ అనే స్వచ్ఛంద సంస్థ వేసిన పిటిషన్‌పై సీజేఐ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్యా బాగ్చీతో కూడిన ధర్మాసనం ఈ నోటీసులు ఇచ్చింది.పిటిషనర్ల తరఫు న్యాయవాది విపిన్ నాయిర్ తన వాదన వినిపిస్తూ, ఇలాంటి చాలా ఆల్కహాల్ ఉత్పత్తులపై హెచ్చరికలు ఉండటం లేదన్నారు. పొగాకు తరహాలో వార్నింగ్ హెచ్చరికలు లేకపోవడం వల్ల ఇవి పండ్ల రసాల్లా కనిపిస్తాయని, కానీ అందులో ఉండేది మాత్రం వోడ్కా అని చెప్పారు. టెట్రా ప్యాకింగ్ సాధారణంగా చిన్నపిల్లలు తాగే పండ్లరసాలు, పాల ఉత్పత్తులకు వాడతారని, ఫ్రూట్ జ్యూస్‌లను పోలినట్టు ఉండటంతో చిన్నారులు జ్యూస్ అనుకుని తాగే ప్రమాదం ఉందని అన్నారు. ఇలాంటి ప్యాకేజ్‌ల్లో మద్యం అమ్మకాలపై నిషేధం విధిస్తూ యూనిఫాం పాలసీ రూపొందించేలా కేంద్రానికి, రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ఆదేశాలివ్వాలని అత్యున్నత న్యాయస్థానాన్ని విపిన్ నాయర్ కోరారు.మద్యం వ్యాపారులు ఖర్చు తగ్గించుకోవడానికి, రవాణా సులువుగా ఉండేందుకు గ్లాస్ బాటిళ్లకు బదులుగా టెట్రా ప్యాక్‌లు వాడుతున్నారని పిటిషనర్ కోర్టు దృష్టికి తెచ్చారు. ఇలాంటి ప్యాక్‌లతో వోడ్కా అమ్మకాలు జరపడం మద్యం వినియోగాన్ని, డ్రంక్ అండ్ డ్రైవ్‌ను ప్రోత్సహించడమే అవుతుందని, రాష్ట్రాల సరిహద్దుల వెంబడి స్మగ్లింగ్‌కు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఇలాంటి ఉత్పత్తులను మార్కెట్ చేయడం, డిజైన్ చేసే విధానం వినియోగదారులను తప్పుదారి పట్టించేలా ఉందని వాదించారు. ఇరువైపు వాదనల విన్న కోర్టు ఇలాటి మోసపూరిత విక్రయాలు ప్రజారోగ్యానికి ముప్పని భావిస్తూ కేంద్రం, రాష్ట్రాలకు నోటీసులు ఇచ్చింది. టెట్రా ప్యాకెట్లలో మద్యం అమ్మకాలు పెరుగుతుండటంపై 2025 నవంబర్‌లో సుప్రీంకోర్టు విమర్శలు చేసింది. వీటి ప్యాకేజీ ఫ్రూట్ జ్యూస్ కార్టన్లను పోలి ఉందని పేర్కొంది.












# చరిత్ర తెలియదు ..చారిత్రక విశేషాలు తెలియవు





చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

- దేశ చరిత్రకు మూలాలు తెలియవు.
- చారిత్రక ఆనవాళ్ల మీద అవగాహన వుండదు.
- చారిత్రక సత్యాలు తెలిసిన వాళ్లు కరువౌతున్నారు.
- విద్యావంతులు వస్తున్నారు..విద్యాభివృద్ధికి తోడ్పడడం లేదు.
- ప్రపంచ వారసత్వం మీద అవగాహన వుండదు.
- సమాజం గురించి తెలియదు.
- సామాజిక పరిస్థితులు అర్థం కావు.
- సామాజిక శాస్త్రం చదివిన వాళ్లు కాదు.
- సమాజ శాస్త్రం గురించి అవగాహన కూడా చాలా మందిలో లేదు.
- ప్రజా సమస్యలను అధ్యయనం చేయరు.
- పొలిటికల్ సైన్స్ చదివిన వారు కరువు.
- రాజకీయం కూడా ఒక శాస్త్రమనే సత్యం కూడా తెలియదు.
- ప్రపంచ గతిని మార్చిన మేధావుల గురించి తెలియదు.
- ఉద్యమాల గురించి తెలియదు.
- ఉద్యమ స్ఫూర్తితో రాజకీయాలు చేయడం లేదు.
- పాలనా పరమైన అంశాలు అర్థం చేసుకోరు.
- దేశ రాజకీయాలను ఏలే వారికి నైసర్గిక స్వరూపాలు తెలియవు.
- రాష్ట్ర రాజకీయాలు చేసే వారికి భౌగోళిక పరిస్థితులు తెలియవు.
- పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ గురించి అసలే తెలియదు.
- ప్రజల అవసరాలు, అవస్థలు కళ్లారా చూడరు.
- కులాల కుంపట్లు తెలుసు..ఎన్నికలలో గెలిచేందుకు ఓట్లు కొనడం తెలుసు.

# ఇవేనా రాజకీయాలు.. వీళ్లేనా మన నాయకులు!

- మత రాజకీయాలు తెలుసు..మత ప్రాతిపదికన పోలరైజేషన్ తెలుసు.
- మెజారిటీ ప్రజల ఓట్లు ఎలా సాధించుకోవాలో తెలుసు.
- మైనారిటీ ఓట్లను ఎలా పొందాలో తెలుసు.
- ఇదే నా రాజకీయం..అన్ని పార్టీలది అదే తీరు..
- గెలుపు గుర్రాలుంటే చాలు.
- రాజకీయాలంటే పురాణాలు కాదు.
- పురాణాల పునాదుల మీద రాజకీయాలు ఎల్ల కాలం సాగవు.
- వేదాలు, ఉపనిషత్తులు అంటారు..వాటికి అర్థం కూడా తెలియదు.
- ఒక్కరికీ ఒక్క పద్యం తెలియదు.
- ఆఖరుకు జాతీయ గీతం జనగనమన కంఠస్థం రాదు.
- జాతీయ గేయం వందే మాతరం గుక్క తిప్పుకోకుండా చదవలేదు.
- మాటలు చెప్పి మోసం చేస్తున్నారు.





## దేశానికి వున్న గౌరవాన్ని దిగజార్చుతున్నారు

హైదరాబాద్,నేటిధాత్రి:
రాను రాను రాజకీయాలు ఎటు పోతున్నాయి. రాజకీయాలలోకి ఎటు వంటి నాయకులు చేరుతున్నారు. రాజకీయాలను ఎటు వైపు తీసుకెళ్తున్నారు. పార్టీలు ఏవైనా సరే గొర్రెల మందలా, ఒక దానికి వెనుక మరొకటి వెళ్తోంది. ఆదర్శవంతమైన రాజకీయాలు చేయడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. రాజకీయాలు అందరూ చేస్తామంటున్నారు. రాజకీయాలంటే అంత అలుసైపోయిందా? రాజకీయమంటే వ్యాపారమనుకంటున్నారా? ప్రజా ప్రతినిది అంటే పెత్తనం చేయడం అనుకుంటున్నారా? అసలు ఈ తరం నాయకులు ఏమనుకుంటున్నారు? పార్టీలు రాజకీయాలను ఎలా వాడుకుంటున్నాయి? అధికారంలోకి వస్తే చాలనుకుంటున్నాయి. అడ్డమైన మాటలు చెబుతున్నాయి. అదికారంలో వున్న వాళ్లు ప్రతిపక్షాలను, ప్రతిపక్షాలు పాలక పక్షాలను నిత్యం తిట్టుకుంటూ, కొట్టుకుంటూ కాలం గడిపేస్తున్నాయి. ఐదేళ్ల తర్వాత మళ్లీ కొత్త ముసుగేసుకొని వస్తున్నాయి. పథకాలంటారు? సంక్షేమం అంటారు. ఎన్నికల ముందు హామీలు గుప్పిస్తుంటారు. అయినవి, కానివి అన్నీ చెబుతుంటారు. నోటికి ఏది వస్తే అది చెబుతుంటారు. ప్రతిపక్షంలో వున్నప్పుడు ప్రజలు దేవుళ్లుగా కనిపిస్తారు. గెలిచిన తర్వాత ఇచ్చిన హామీల గురించి అడిగితే దెయ్యాలుగా కనిపిస్తారు? శత్రువులుగా కనిపిస్తారు? ఓట్లు అడిగినప్పుడు మాత్రం ప్రజలు ఎంతో గొప్ప వాళ్లు. విజ్ఞులు. వివేకవంతులు. అసలు రాజకీయం అనే పదానికి చరిత్రలో ఎంతటి స్థానం వుందో తెలియదు. కాని రాజకీయాలు చేయానుకుంటారు. నాయకులు కావాలనుకుంటారు? అసెంబ్లీలో కూర్చొని అద్యక్షా! అనాలనుకుంటారు. కుదిరితే కాలం కలిసొస్తే మంత్రి కావాలనుకుంటారు. బుగ్గ కారులో తిరగాలనుకుంటారు. జిల్లాలో చక్రం తిప్పాలనుకుంటారు. రాజకీయాలను గుప్పిట్లో పెట్టుకోవాలనుకుంటారు. ఈ ఐదేళ్లలోనే సిఎం. కూడా అయిపోతే బాగుండనుకుంటారు. తాను బతికున్నంత కాలం పదవిలో వుండాలనుకుంటారు. ఇదీ నేటి తరం రాజకీయనాయకుల ఆలోచనలు. కాని అసలు రాజకీయాలను అర్థం చేసుకున్నామా? రాజకీయాలకు అసలైన మూల సూత్రమేమిటి? ఒక నాయకుడికి వుండాల్సిన లక్షణం ఏమిటి? అనేది ఏ నాయకుడు ఆలోచించుకోవడం లేదు. కనీసం తెలుసుకోవాలనుకోవడం లేదు. దేశ చరిత్ర తెలియదు. దేశ రాజకీయ ముఖ చిత్రం తెలియదు. చారిత్రక విశేషాలు తెలియదు. చారిత్రాత్మక అంశాలు తెలియవు. దేశ చరిత్రకున్న మూలాలు తెలియవు. ఒక నాయకుడికి ఇవన్నీ తెలియాల్సిన అవసరం వుందా? అనే ప్రశ్న కూడా ఉత్పన్నం కావొచ్చు. కాని ఈ తరం నాయకులు అవసరం. ఎందుకంటే మన దేశ విస్తీర్ణం, బౌగోళిక అంశాలపై నాయకులకు ఖచ్చితమైన అవగాహన వుండాలి. అప్పుడే దేశ రాజకీయాలలో సంపూర్ణమైన మార్పులు వస్తాయి. ఎందుకంటే ఒకప్పుడు ఆదర్శవంతమైన రాజకీయాలు చేసిన నాయకులే ఎక్కువగా వుండేవారు. వారిలో ఉన్నత విద్యావంతులు, దేశ రాజకీయాలపై అవగాహన వున్న వాళ్లు మాత్రమే ఎన్నికౌతూ వచ్చేవారు. కాని ఇప్పుడు పార్టీల బలం, బలగం, అర్థబలం, అంగబలం వుంటే చాలు నాయకులౌతున్నారు. గతంలో ఎలాంటి నాయకుడైనా సమాజం గురించి ఆలోచించేవారు. తన నియోజకవర్గం అభివృద్ది గురించి ఎక్కువ సమయం వెచ్చించేవారు. ఇప్పుడున్న నాయకులు ప్రజా సేవకన్నా, వ్యాపారాలపై దృష్టిపెడుతున్నారు. ప్రజలను గాలికి వదిలేస్తున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే వచ్చే ఎన్నికల్లో గెలవాలంటే సంపాదించుకోవద్దా? అని నేరుగానే సమాధానం చెబుతున్నారు. రాజకీయాలు చేయాలనుకునేవారికి మన దేశమమే కాదు, అంతర్జాతీయ రాజకీయాలు కూడా తెలియాలి. తెలుసుకోవాలి. ప్రపంచం ఎలా ముందుకు వెళ్తోంది. మనం ఎక్కడ వెనుకబడి వున్నామన్నది కూడా అధ్యయనం చేయాలి. దేశ విదేశాలలో జరుగుతున్న అభివృద్ది మీద అవగాహన పెంచుకోవాలి. పారిశ్రామిక ప్రగతిని అంచనా వేయాలి. మన దేశ ఆర్థిక పురోగతి కోసం ఎలా ముందుకు వెళ్లాలి. అనే అంశాలపై సంపూర్ణమైన జ్ఞానం నాయకులకు కావాలి. ప్రపంచం కుగ్రామమైపోయింది. ఇంటర్ నెట్ చేతిలో వుంది. ప్రపంచమంతా అరచేతిలోకి వచ్చేసింది. నాయకులకు సమాజం మీద పూర్తి అవగాహన కావాలి. సామాజిక శాస్త్రం చదివి వుండాలి. ఒకప్పుడు టెక్నికల్ విద్య అందుబాటులో లేకపోవడం పెద్ద లోటుగా వుండేది. ఇప్పుడు సోషల్ ఇంజనీరింగ్ తెలియకపోవడంతో తీరని నష్టం జరుగుతోంది. గతంలో ప్రతి యూనివర్సిటీలోనూ చరిత్ర, సోషియాలజీ, ఫిలాసఫీ, పొలిటికల్ సైన్స్, ఎకనామిక్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విద్యార్థులు ఎక్కువగా చదువుకునేవారు. అందుకే ఆ రోజుల్లో ప్రజా ఉద్యమాలు ఎక్కువగా వచ్చేవి. ఇప్పుడు పదో తరగతి వరకు కూడా భూగోళం, చరిత్ర, అర్థశాస్త్రం, పౌరశాస్త్రం వుంటున్నాయి. కాని అవి మార్కుల కోసం మాత్రమే చదువుతున్నారు. ఎక్కువగా లెక్కలు, సైన్స్ మాత్రమే అభ్యసిస్తున్నారు. మిగతా సబ్జెక్టులను వదిలేస్తున్నారు. ముఖ్యంగా కార్పోరేట్ విద్య వ్యాపారమైపోవడంతో, ఈ సబ్జెక్టులు విద్యార్థులకు దూరమౌతున్నాయి. ఇప్పటి విద్యార్థులకు రాజకీయాలు అంటే నాయకులు, పాలకులు, ప్రతిపక్షాలు అనే మాట తప్ప మరొకటి తెలియదు. మన ఓట్లేసి గెలిపిస్తున్న ప్రజా ప్రతినిధులు ఏం చేస్తున్నారన్న ఆలోచన కూడా ఈ తరానికి అవసరం లేకుండాపోతోంది. అదేదో సినిమాలో చెప్పినట్లు తిన్నామ, పడుకున్నామా, తెల్లారిందా? అన్నట్లు లక్షలు ఖర్చు పెట్టి చదువుకున్నామా? ఉద్యోగం వచ్చిందా? జీవితంలో స్థిరపడిపోయామా? అన్నదే ఆలోచిస్తున్నారు. స్కిల్ అనే పదం రాజ్యమేలుతోంది. నైతికత అనేది దూరమైపోయింది. దాంతో దేశంలోనే కాదు, విదేశాలలో చదువులు, ఉద్యోగాలు చేస్తున్నారు. దేశాన్ని మర్చిపోతున్నారు. తల్లిదండ్రులనే కాదనుకుంటున్నారు. ఇలాంటి రోజుల్లో ఖచ్చితంగా నాయకులకు సమాజ శాస్త్రం తెలియాలి. కుటుంబ వ్యవస్థలు నిర్వీర్యం కాకుండా చూడాలి. ఉన్నత లక్ష్యాలున్న సమజాన్ని తీర్చిదిద్దే బాధ్యత నాయకులే తీసుకోవాలి. సమాజ శాస్త్రం గురించి తెలియని నాయకులకు ప్రజా సమస్యలు కూడా తెలియవు. పట్టవు. ఇవన్నీ తెలియాలంటే అసలైన రాజకీయ మూల సిద్దాంతాలను తెలియజేసే పొలిటికల్ సైన్స్ అనే




Socrates



పదమే చాలా మంది రాజకీయ నాయకులకు తెలియదు. పొలిటికల్ అనే పదం ఎక్కడి నుంచి వచ్చిందో తెలియదు. సోషియో ఎకనామిక్స్ అంటే ఏమిటో అవగాహన లేదు. పాలిటీ అంటే అర్థంకూడా ఎవరికీ తెలియకుండాపోతోంది. రాజకీయం కూడా ఒక శాస్త్రమన్నది తెలియని నాయకులు రాజకీయాలు చేస్తున్నారు. ప్రజలను పాలిస్తున్నారు. చిరిత్రలో సోక్రటిస్ దగ్గర నుంచి ఎంత మంది రాజకీయ విజ్ఞానవంతులున్నారో తెలియదు. రూసో అనే రాజనీతిజ్ఞుడు కొన్ని వందల సంవత్సరాల క్రితమే మనిషి బానిస సంకెళ్లలలో వున్నాడని ఎందుకన్నాడు? అనేది తెలియదు. మాకియా వెల్లి లాంటి రాజనీతిజ్ఞుడు రాజకీయాలు, నాయకులకు గురించి ఏం చెప్పారన్నది ప్రతి నాయకుడు తెలుసుకోవాలి. అరిస్టాటిల్ ఏమని చెప్పాడు. ఆడమ్ స్మిత్ ఏమని చెప్పారు తెలుసుకోవాలి. ఆఖరుకు మన ఆమర్త సేన్ మన దేశ ఆర్థిక వ్యవస్థ గురించి ఏం చెప్పారన్నది ఎంత మందికి తెలుసు. మన దేశ మొదటి ఆర్థిక శాఖ మంత్రి ఎవరికి తెలుసు. పంచ వర్ష ప్రణాళికల రూపకర్త మహాలోనుబిస్ గురించి ఎంత మంది నాయకులు తెలుసుకున్నారు. ఇవేవీ తెలియదు. కాని నాయకులమౌతాం. గెలుస్తాం. పాలిస్తాం..ఇదేనా రాజకీయం అంటే ఇదేనా? రాజకీయాలంటే చెప్పడానికి పురాణాలు కాదు. రాజకీయమంటే వర్తమానం. ప్రజల సమస్యలు తెలుసుకోవడం మర్చిపోతున్నారు. కులం, మతం అంటున్నారు. మెజార్టీ ఓట్ల గురించి లెక్కలేసుకుంటారు. మైనార్టీ ఓట్లు ఎటు వైపు అని మాట్లాడుకుంటారు. అంతే తప్ప వారి అభ్యున్నతి ఇన్ని సంవత్సరాలైనా ఎందుకు మారడం లేదని ఆలోచించరు. ఇంత పెద్ద మన ప్రజాస్వామ్య వ్యవస్థలో, ప్రపంచానికే ఆదర్శవంతమైన ప్రజాస్వామ్య దేశంలో మన జాతీయ గీతం కంఠస్తంగా వచ్చే నాయకులు ఎంత మంది? వారికి ఆ గీతంలో వున్న అర్థం, పరమార్థం ఎంత మంది నాయకులకు తెలుసు. మన జాతీయ గేయం వందేమాతరం చూడకుండా చదవగలిగే వాళ్లు ఎంత మంది? అసలు వీటిలో జాతీయ గీతం, జాతీయ గేయం ఏదో చెప్పలేరు. మన జాతీయ జెండా ఎంత పొడవు విస్తీర్ణంలో వుండాలో తెలియదు. నిజం చెప్పాలంటే రాజకీయ నాయకులు ఏదీ తెలియడం లేదు. కాని నాయకులౌతున్నారు. మనల్ని పాలిస్తున్నారు. ఇదీ మన దౌర్భాగ్యం. అంతే...!

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ, నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

“నేటిధాత్రి” 22వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా, ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది “అక్షరం”

22ND ANNIVERSARY

“22 వ వసంతం”



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ, నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999



# నేటిధాత్రి 9 NETI DHATHRI

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా
"నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు
ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు

# ఆహ్వానం




పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం
కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్‌ని
"పాఠక దేవుళ్ళ కోసం " " శక్తి బ్రాడ్ కాస్టింగ్స్ " ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటక సంతోషిస్తున్నాము.

"నేటిధాత్రి" పత్రికను ఆదరించిన
విధంగానే "నేటిధాత్రి 9"
" యూట్యూబ్ ఛానల్ " కూడా
ఆదరిస్తారని కోరుకుంటూ....



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999

సంప్రదించవలసిన చిరునామా..

**Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03**
**Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034**




మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

22ND ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
2004-2026

"నేటిధాత్రి" 22వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా, ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "21 మైలు రాళ్లు" దాటుకొని ముందుకు సాగుతూ, తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని, తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ
పత్రికా ప్రయాణం సాగిస్తూ "22 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.
"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన, అందిస్తున్న సహాయ, సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....

22th ANNIVERSARY 2004-2025
వసంతాల అక్షరోద్యమం



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999

# పచ్చిగా తింటేనే మంచి



ఆరోగ్యంపై శ్రద్ధ చూపేవారు అనేక రకాల కూరగాయలను డైట్‌లో భాగం చేసుకుంటారు. రకరకాల కూరలు వండుకొని తింటుంటారు. అయితే, వంట చేసేక్రమంలో.. కొన్ని కూరగాయల్లో పోషకాలు తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు. అలాంటి వాటిని పచ్చిగా తినడమే మంచిదని సలహా ఇస్తున్నారు.



రెడ్ బెల్‌పెప్పర్‌లో విటమిన్ సి సమృద్ధిగా లభిస్తుంది. అయితే, అధిక వేడికి గురైనప్పుడు ఇందులోని ఆస్కార్బిక్ ఆమ్లం స్థాయిలు గణనీయంగా పడిపోతాయి. ఉడకబెట్టినా, ఆవిరి చేసినా.. పోషకాలన్నిటినీ కోల్పోతుంది.



అందుకే, రెడ్ బెల్‌పెప్పర్‌ను పచ్చిగా తిన్నప్పుడే.. ఇందులోని విటమిన్ సి గరిష్ఠస్థాయిలో లభిస్తుంది. ఇతర కెరోటినాయిడ్లు, పాలీఫెనాల్స్ కూడా శరీరానికి అందుతాయి. రెడ్ బెల్‌పెప్పర్స్‌ను సలాడ్ రూపంలో తీసుకోవడమే మంచిది.

బ్రొకోలీలో యాంటి ఇన్‌ఫ్లమేటరీ, కీమోప్రొటెక్టివ్ లక్షణాలు కలిగిన 'మైరోసినేస్' అనే ఎంజైమ్ ఉంటుంది. అధిక వేడిలో ఈ ఎంజైమ్ నిష్క్రియంగా మారిపోతుంది. దాంతో, శరీరానికి బ్రొకోలీ సుగుణాలు అందకుండా పోతాయి. వండిన బ్రొకోలీతో పోలిస్తే.. పచ్చిదాంట్లోనే 10 రెట్లు ఎక్కువగా సల్ఫోరాఫేన్ అనే యాంటి ఆక్సిడెంట్ లభిస్తుంది.



వెల్లుల్లిలో యాంటి ఆక్సిడెంట్లు, సల్ఫ్యూరిక్ సమ్మేళనాలు అధికంగా లభిస్తాయి. ఇవి శరీరానికి అనేక ప్రయోజనాలు అందిస్తాయి. అయితే, వెల్లుల్లిని వేడి చేయడం వల్ల.. ఇందులోని అల్లిసిన్, ఆర్గానోసల్ఫర్ సమ్మేళనాలు పాక్షికంగా నాశనం అవుతాయి. కాబట్టి వెల్లుల్లి పూర్తి ప్రయోజనాలు అందాలంటే.. దీనిని పచ్చిగా తినడమే మంచిది. అయితే, పచ్చి వెల్లుల్లి కొంతమందిలో కడుపుని చికాకు పెడుతుంది. కాబట్టి, తీసుకునే ముందు నిపుణులను సంప్రదించడం అవసరం.

ఎక్కువసేపు వేడి చేసినప్పుడు ఉల్లిపాయల్లోని క్వెర్సెటిన్, సల్ఫర్ సమ్మేళనాలు దెబ్బతింటాయి. సాధారణ వంట

# రోజులో డ్రై ఫ్రూట్స్ ను అసలు ఏ సమయంలో తినాలి..?

## ఎప్పుడు వీటిని తింటే మనకు ఎక్కువ మేలు జరుగుతుంది..?



మనల్ని అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంచడం కోసం అనేక రకాల పోషకాహారాలు అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో డ్రై ఫ్రూట్స్ కూడా ఒకటి. కిస్మిస్‌లు, అంజీర్, ఆలుబుఖర వంటివి డ్రై ఫ్రూట్స్ జాబితాకు చెందుతాయి. అంజీర్, ఆలుబుఖరతోపాటు యాప్రికాట్స్ కూడా మనకు డ్రై ఫ్రూట్స్ రూపంలో అందుబాటులో ఉన్నాయి. ఇవే కాకుండా ఇంకా అనేక డ్రై ఫ్రూట్స్‌ను చాలా మంది తింటుంటారు. డ్రై ఫ్రూట్స్‌ను తినడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి. వీటిల్లో అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మనకు ఆరోగ్యకరమైన ప్రయోజనాలను అందిస్తాయి. పలు వ్యాధులను నయం చేయడంలోనూ డ్రై ఫ్రూట్స్ మనకు సహాయం చేస్తాయి. అయితే డ్రై ఫ్రూట్స్ ను రోజులో అసలు ఏ సమయంలో తినాలి..? ఎప్పుడు వీటిని తింటే మనకు అధిక శాతం లాభాలు కలుగుతాయి..? అని చాలా మందికి ప్రశ్నలు తలెత్తుతుంటాయి. ఇక ఇందుకు పోషకాహార నిపుణులు సమాధానాలు చెబుతున్నారు.

### ఏ సమయంలో తినాలి..?

డ్రై ఫ్రూట్స్ లలో మన శరీరానికి కావల్సిన పోషకాలు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా విటమిన్లు ఎ, బి కాంప్లెక్స్, సితోపాటు పొటాషియం, మెగ్నీషియం, జింక్ వంటి మినరల్స్‌ను మనం డ్రై ఫ్రూట్స్ ద్వారా పొందవచ్చు. ఈ క్రమంలో ఈ పోషకాలు మనకు ఎంతో మేలు చేస్తాయి. పలు వ్యాధులను నయం చేసేందుకు సహాయం చేస్తాయి. అయితే డ్రై ఫ్రూట్స్ ను ఉదయం తింటేనే అధిక మొత్తంలో లాభాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఉదయం వీటిని బ్రేక్ ఫాస్ట్ తోపాటు కలిపి తీసుకోవాలని సూచిస్తున్నారు. దీని వల్ల అధిక మొత్తంలో పోషకాలు, ఆరోగ్యకర ప్రయోజనాలను పొందవచ్చని వారు అంటున్నారు.

### రోజంతా యాక్టివ్‌గా..

రాత్రంతా మన శరీరానికి ఎలాంటి ఆహారం లభించదు. సుమారుగా 10 నుంచి 14 గంటల పాటు శరీరం ఉపవాస దశలో ఉంటుంది. కనుక ఉదయం పూట శరీరానికి పెద్ద ఎత్తున శక్తి అవసరం అవుతుంది. ఈ క్రమంలో డ్రై ఫ్రూట్స్ ను తినడం వల్ల ఆ శక్తిని చాలా వరకు భర్తీ చేయవచ్చు. పైగా ఉదయం నుంచి మనం పనుల్లో యాక్టివ్‌గా ఉంటాం. కొందరు శారీరక శ్రమ కూడా చేస్తుంటారు. కనుక ఉదయం మన శరీరానికి శక్తి అధికంగా అవసరం అవుతుంది. ఇలాంటి సమయంలో డ్రై ఫ్రూట్స్ ను తింటే కావల్సినంత శక్తి లభిస్తుంది. దీంతో రోజంతా యాక్టివ్‌గా ఉంటారు. ఉత్సాహంగా పనిచేస్తారు. నీరసం, అలసట ఉండవు. బద్దకం పోతుంది. కనుక డ్రై ఫ్రూట్స్ ను ఉదయం పూట తింటేనే మంచిదని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు.

### ఇలా కూడా చేయవచ్చు..

అయితే ఉదయం పూట డ్రై ఫ్రూట్స్ ను తినేంత సమయం లేదని భావిస్తే వాటిని మీరు బాక్స్ లో పెట్టుకుని ఆఫీస్‌కు తీసుకెళ్లి తరువాత తినవచ్చు. ఇక అలా కూడా వీలు కావడం లేదని అనుకుంటే సాయంత్రం సమయంలో స్నాక్స్ రూపంలో తినాలి. కానీ ఆ సమయంలో మనకు పెద్దగా శక్తి అవసరం ఉండదు. కనుక డ్రై ఫ్రూట్స్ ను మోతాదుకు కాస్త తక్కువగా తినాలి. ఇలా డ్రై ఫ్రూట్స్ ను తింటే మన శరీరంలో శక్తి స్థాయిలు ఎల్లప్పుడూ అధికంగానే ఉంటాయి. దీంతో నీరసం, అలసట అసలు రావు. ఉత్సాహంగా ఉండి చురుగ్గా పనిచేస్తారు. డ్రై ఫ్రూట్స్ ను ఇలా తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

# రోజూ ఈ ఆహారాలను తినండి.. మీ జుట్టు వేగంగా పెరుగుతుంది.. జుట్టు అసలు రాలదు..

ప్రస్తుతం చాలా మంది అనేక రకాల జుట్టు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. వాటిల్లో జుట్టు రాలడం కూడా ఒకటి. జుట్టు రాలిపోయేందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. థైరాయిడ్, ఒత్తిడి, ఆందోళన, కాలుష్యం, దీర్ఘకాలిక వ్యాధులు ఉండడం, మందులను అధికంగా వాడడం వంటి వాటితోపాటు పోషకాహార లోపం వల్ల కూడా ఈ సమస్య వస్తుందని వైద్యులు చెబుతున్నారు. ప్రస్తుతం చాలా మంది సరైన ఆహారాలను తినడం లేదు. బయటి ఫుడ్‌ను ఎక్కువగా తింటున్నారు. దీని కారణంగా చాలా మందిలో పోషకాహార లోపం సమస్య తలెత్తుతోంది. ఇది జుట్టు రాలేందుకు కారణం అవుతోంది. అయితే రోజూ మనం తినే ఆహారాల విషయంలో పలు మార్పులు చేసుకుంటే జుట్టు రాలే సమస్యను చాలా సులభంగా తగ్గించుకోవచ్చు. మనం తినే ఆహారాలే మన జుట్టు పెరుగుదలను ప్రభావితం చేస్తాయి. కనుక పోషకాలు ఉండే ఆహారాలను తినాల్సి ఉంటుంది.

### ఆకుకూరలు..

జుట్టు రాలిపోయేందుకు ప్రధాన కారణం మన శరీరంలో తగినంత మోతాదులో మినరల్స్ లేకపోవడమే అని చెప్పవచ్చు. ముఖ్యంగా ఫోలేట్, ఐరన్‌తోపాటు విటమిన్లు ఎ, సి తక్కువగా ఉండడం లేదా లోపం వల్ల జుట్టు రాలిపోతుంది. కనుక ఈ పోషకాలు మనకు లభించేలా చూసుకోవాలి. ఇందుకు గాను రోజూ పాలకూర జ్యూస్‌ను తాగాలి. పాలకూరలో అధికంగా పోషకాలు ఉంటాయి. ఇందులో ఉండే విటమిన్లు ఎ, సి, క్యాల్షియం, ఐరన్, యాంటీ ఆక్సిడెంట్లు జుట్టు పెరుగుదలకు దోహదం చేస్తాయి. కనుక రోజూ పాలకూర జ్యూస్‌ను తాగుతుంటే ఫలితం ఉంటుంది. అలాగే రోజూ దాల్చిన చెక్కను ఆహారంలో భాగం చేసుకుంటే జుట్టు పెరుగుదలకు ఎంతో దోహదం చేస్తుంది. దాల్చిన చెక్క పొడిని మీరు తినే ఆహారాలపై చల్లి తినవచ్చు. లేదా ఈ చెక్కను నీటిలో వేసి మరిగించి తాగవచ్చు. దీని వల్ల కేవలం జుట్టు పెరగడమే కాకుండా షుగర్, కొలెస్ట్రాల్ లెవల్స్ అదుపులో ఉంటాయి.

### గింజలు, విత్తనాలు..

ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉండే గింజలు, విత్తనాలను రోజూ తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. ముఖ్యంగా బాదంపప్పు, పిస్తా, వాల్ నట్స్, జీడిపప్పు, గుమ్మడి విత్తనాలు, పొద్దు తిరుగుడు విత్తనాలు, అవిసె గింజలు, చియా సీడ్స్‌ను ఆహారంలో భాగం చేసుకోవాలి. వీటిల్లో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు జుట్టు పెరుగుదలకు దోహదం చేస్తాయి. అలాగే గుండెను కూడా ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ గింజలు, విత్తనాల్లో విటమిన్ ఇ కూడా అధికంగానే ఉంటుంది. ఇది జుట్టును సంరక్షిస్తుంది. శిరోజాలు పెరిగేలా చేస్తుంది. అలాగే సోయాబీన్ ఉత్పత్తులను తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలి. సోయా టోఫు, సోయా పాలు, సోయా గింజలను తీసుకోవాలి. వీటిల్లో ఉండే క్యాల్షియం, ఐరన్, ఇతర పోషకాలు జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. జుట్టు ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి.

### కోడిగుడ్లు, చేపలు..

రోజూ ఒక కోడిగుడ్డును ఆహారంలో భాగం చేసుకుంటే శరీరానికి బయోటిన్ అధికంగా లభిస్తుంది. ఇది జుట్టు



ఒత్తుగా పెరిగి దృఢంగా, ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. కోడిగుడ్లలో ప్రోటీన్లు, జింక్, సెలీనియం అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి కూడా శిరోజాలను సంరక్షిస్తాయి. అలాగే వారంలో కనీసం 2 సార్లు చేపలను తింటున్నా ఉపయోగం ఉంటుంది. వీటిల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, ఇతర ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్లు, విటమిన్ డి ఉంటాయి. ఇవన్నీ జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. ఇలా ఆయా ఆహారాలను రోజూ తీసుకుంటే జుట్టు రాలడాన్ని తగ్గించుకోవచ్చు. శిరోజాలు ఒత్తుగా పెరిగి దృఢంగా ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే అన్ని పోషకాలు లభించి ఆరోగ్యంగా ఉంటారు. ఇతర అనారోగ్య సమస్యలు రాకుండా అడ్డుకోవచ్చు.

# మీ కనుబొమ్మలు ఒత్తుగా పెరిగి అందంగా కనిపించాలా..?

ముఖం అందంగా కనిపించడంలో కనుబొమ్మలు ముఖ్య పాత్ర పోషిస్తాయని చెప్పవచ్చు. అందమైన, వత్తుగా ఉండే కనుబొమ్మలు ముఖ అందాన్ని పెంచడంలోనే కాకుండా ఆత్మవిశ్వాసాన్ని మెరుగుపరచడంలో కూడా సహాయపడతాయి. కనుబొమ్మలు అందంగా కనిపించడానికి స్త్రీలు ఎంతో ఖర్చు చేస్తారని కూడా చెప్పవచ్చు. అయితే కొందరిలో కనుబొమ్మలు చాలా పలుచగా ఉంటాయి. దీంతో వారు ఆత్మనూన్యత భావనకు గురి అవుతూ ఉంటారు. అలాంటి వారు ఇప్పుడు చెప్పే కొన్ని రకాల ఇంటి చిట్కాలను పాటించడం వల్ల కనుబొమ్మలు ఒత్తుగా, నల్లగా, అందంగా తయారవుతాయి. కనుబొమ్మల అందాన్ని మెరుగుపరిచే చిట్కాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

### ఆముదం నూనె..

కనుబొమ్మలు పలుచగా ఉన్న వారు రోజూ వాటిపై ఆముదం నూనెను రాయడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ఆముదం నూనెలో విటమిన్లు, ప్రోటీన్లు, కొవ్వు ఆమ్లాలు సమృద్ధిగా ఉంటాయి. ఇది కుదుళ్లు వేగంగా, నల్లగా పెరిగేలా ప్రోత్సహిస్తుంది. దూది లేదా సున్నితమైన బ్రష్ తో రోజూ కనుబొమ్మలపై ఆముదం నూనెను రాయడం వల్ల కనుబొమ్మలు ఒత్తుగా పెరుగుతాయి. అలాగే ఉల్లిపాయలల్లో సల్ఫర్ అధికంగా ఉంటుంది. ఇది కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతుంది. ఉల్లిపాయ రసాన్ని రోజూ రెండుసార్లు కనుబొమ్మలపై రాసి 15 నుండి 20 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. ఇలా చేయడం వల్ల కనుబొమ్మలు అందంగా తయారవుతాయి.

### కలబంద..

కలబంద ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను, సౌందర్య ప్రయోజనాలను అందిస్తుందన్న సంగతి మనకు తెలిసిందే.



దీనిలో విటమిన్లు. ఖనిజాలు ఎక్కువగా ఉంటాయి. జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడంలో ఇవి ఎంతగానో సహాయపడతాయి. తాజా కలబంద జెల్ ను కనుబొమ్మలపై రాసి 30 నిమిషాల పాటు అలాగే ఉంచి తరువాత శుభ్రం చేసుకోవాలి. ఇలా రోజూ రెండు సార్లు చేయడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. అదేవిధంగా కొబ్బరి నూనెలో లారిక్ ఆమ్లాలు, విటమిన్లు. ఖనిజాలు ఎక్కువగా ఉంటాయి. ఇది అందరి ఇండ్లల్లోనూ ఉంటుంది. జుట్టు పెరుగుదలకు, ఆరోగ్యానికి ఇది ఎంతో తోడ్పడుతుంది. రోజూ రాత్రి పడుకునే ముందు కనుబొమ్మలపై కొబ్బరి నూనెను రాసుకోవాలి. ఇలా చేయడం వల్ల కనుబొమ్మలు ఒత్తుగా, నల్లగా పెరుగుతాయి.

### రోజ్‌మేరీ నూనె..

రోజ్‌మేరీ నూనెలో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి వెంట్రుకలకు రక్తప్రసరణను పెంచి అవి వేగంగా పెరిగేలా చేయడంలో తోడ్పడతాయి. కొబ్బరి నూనెలో రోజ్‌మేరీ నూనెను కలిపి కనుబొమ్మలపై సున్నితంగా రాసి మర్దనా చేయాలి. ఇలా చేయడం వల్ల కొన్ని వారాల్లోనే చక్కటి ఫలితాలను పొందవచ్చు.

# కేవలం చపాతీలు మాత్రమే కాదు.. ఈ రొట్టెలను కూడా తరచూ తినండి.. అనేక లాభాలు కలుగుతాయి..!



చపాతీలు.. ఈ పేరు చెప్పగానే మనకు గోధుమ పిండితో చేసే చపాతీలే గుర్తుకు వస్తాయి. చాలా మంది ఈ పిండితోనే చపాతీలను తయారు చేసి తింటారు. చపాతీలు వాస్తవానికి ఎంతో రుచిగా ఉంటాయి. ఏ కూరతో అయినా సరే తినవచ్చు. అధిక బరువు తగ్గాలని చూసేవారు, షుగర్ ఉన్నవారు, ఇతర అనారోగ్య సమస్యలు లేదా వ్యాధులు ఉన్నవారు రాత్రి పూట అన్నం మానేసి చపాతీలను తింటుండడం మనం చూస్తూనే ఉంటాం. అయితే నిజానికి చపాతీలను కేవలం గోధుమ పిండితోనేకాదు, పలు ఇతర చిరుధాన్యాలకు చెందిన పిండిలతోనూ తయారు చేయవచ్చు. అవి కూడా ఎంతో రుచిగా ఉంటాయి. ఆయా పిండిలతో తయారు చేసే చపాతీలను రాత్రి పూట తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. రోజూ కేవలం గోధుమ పిండితోనే కాకుండా వివిధ రకా చిరు ధాన్యాలతోనూ పిండి తయారు చేసి దాంతో చపాతీలను తయారు చేసి తింటుంటే అనేక లాభాలు కలుగుతాయి. అనేక రకాల పోషకాలను పొందవచ్చు. ఇవి మనల్ని రోగాల నుంచి రక్షిస్తాయి.

### జొన్న రొట్టెలు..

పూర్వం చాలా మంది జొన్న పిండితో రొట్టెలను తయారు చేసే తినేవారు. కానీ ఇప్పుడు ఇలా తినడం తగ్గించేశారు. ఆరోగ్యంపై శ్రద్ధ ఉన్న కొందరు మాత్రం ప్రస్తుతం జొన్న రొట్టెలను తింటున్నారు. జొన్నలను పిండిగా మార్చి వాటితో రొట్టెలను తయారు చేసి రోజూ తింటే అనేక లాభాలు కలుగుతాయి. షుగర్ ఉన్నవారికి ఈ రొట్టెలు ఎంతో మేలు చేస్తాయి. అలాగే బరువు తగ్గేందుకు కూడా సహాయం చేస్తాయి. జొన్నల్లో అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మనకు అనేక లాభాలను అందిస్తాయి. జొన్నల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తుంది. మలబద్దకాన్ని తగ్గిస్తుంది. జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. అలాగే ఫైబర్ కారణంగా కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. ఇలా జొన్న రొట్టెలతో లాభాలను పొందవచ్చు.

### రాగి రొట్టెలు..

ఇక రాగులతోనూ రొట్టెలను తయారు చేసి తినవచ్చు. రాగి పిండితో వీటిని తయారు చేస్తారు. ఇవి ఎంతో రుచిగా ఉంటాయి. రాగి రొట్టెలను తినడం వల్ల క్యాల్షియం అధిక మొత్తంలో లభిస్తుంది. ఇది దంతాలు, ఎముకలను దృఢంగా మార్చి ఆరోగ్యంగా ఉంచుతుంది. రాగి రొట్టెలను తింటే ప్రోటీన్లు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి శరీరానికి కావల్సిన శక్తిని అందిస్తాయి. మనల్ని యాక్టివ్‌గా ఉండేలా చేస్తాయి. ఉత్సాహంగా ఉంటాము. చురుగ్గా పనిచేస్తాము. నీరసం, అలసట తగ్గుతాయి. బద్దకం పోతుంది. రాగుల్లో ఉండే మెగ్నీషియం కారణంగా కండరాలు ప్రశాంతంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. కండరాల నొప్పులు తగ్గుతాయి. ముఖ్యంగా రాత్రి పూట నిద్రలో కాలి పిక్కలు పట్టుకుపోకుండా ఉంటాయి. అలాగే రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీంతో కొలెస్ట్రాల్ తగ్గి గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇలా రాగి రొట్టెలతో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.

### సజ్జ రొట్టెలు..

ఇక రాత్రి పూట తినాల్సిన రొట్టెల్లో సజ్జ రొట్టెలు కూడా ఒకటి. సజ్జలను పిండి మార్చి దాంతో రొట్టెలను తయారు చేయవచ్చు. ఇవి కూడా ఎంతో రుచిగా ఉంటాయి. అనేక లాభాలను అందిస్తాయి. షుగర్ లెవల్స్ అధికంగా ఉన్నవారు ఇతర రొట్టెల కన్నా సజ్జ రొట్టెలను తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. సజ్జల గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. పైగా వీటిల్లో ఫైబర్ ఉంటుంది. కనుక ఈ రొట్టెలను తింటుంటే రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. దీని వల్ల షుగర్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. ఇక సజ్జల్లో ఐరన్ అధికంగా ఉంటుంది. దీని వల్ల రక్తం వృద్ధి చెందుతుంది. రక్తహీనత తగ్గుతుంది. అలాగే బరువు తగ్గాలనుకునే వారు రోజూ ఈ రొట్టెలను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. ఈ విధంగా సజ్జ రొట్టెలు మనకు మేలు చేస్తాయి. ఇలా రోజూ కేవలం గోధుమ పిండితో చేసే చపాతీలను మాత్రమే కాకుండా, రోజుకో రకం రొట్టెలను తింటుండాలి. దీంతో అన్ని రకాల పోషకాలు లభిస్తాయి. అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉండవచ్చు.

# రోజూ ఉదయం పూట 10 నిమిషాల పాటు యోగా చేస్తే కలిగే అద్భుతమైన లాభాలు ఇవే..!

శరీర ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడానికి, ఒత్తిడి, ఆందోళన వంటి మానసిక సమస్యలను తగ్గించుకోవడానికి మనం అనేక రకాల వ్యాయామాలు చేస్తూ ఉంటాము. ఇలాంటి వ్యాయామాలల్లో యోగా కూడా ఒకటి. యోగాను ఎవరైనా కూడా చాలా సులభంగా చేయవచ్చు. చిన్న వయసు నుండే పిల్లలకు యోగా చేయడం నేర్పించడం వల్ల వారి ఆరోగ్యంతో పాటు ఏకాగ్రత కూడా పెరుగుతుంది. రోజూ యోగా చేయడం వల్ల మనకు ఎంతో మేలు కలుగుతుంది. ఈ విషయాలను యోగా నిపుణులు తెలియజేస్తున్నారు. ప్రతిరోజూ ఉదయం 10 నిమిషాల పాటు యోగా చేయడం వల్ల మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.

### రీసెట్ బటన్‌లాగా..

ఉదయం చేసే ఈ యోగా మనకు ఒక రీసెట్ బటన్ లాగా పనిచేస్తుంది. రోజంతా మనస్సును ప్రశాంతంగా ఉంచుతుంది. పది నిమిషాల పాటు యోగా, శ్వాస వ్యాయామాలు చేయడం వల్ల శరీరం స్థిరంగా ఉంటుంది. మనసు తేలికగా ఉంటుంది. సరళమైన శ్వాస వ్యాయామాలు చేయడం వల్ల ఊపిరితిత్తుల ఆరోగ్యం మెరుగుపడుతుంది. శరీరంలో ఆక్సిజన్ స్థాయిలు మెరుగుపడతాయి. దీంతో శరీర శక్తి స్థాయిలు పెరుగుతాయి. అలాగే రాత్రంతా నిద్రపోవడం వల్ల కండరాలు బిగుతుగా తయారవుతాయి. శరీరం నొప్పులుగా అనిపిస్తుంది. అలాంటి వారు ప్రతిరోజూ యోగా చేయడం వల్ల శరీర నొప్పులు తగ్గుతాయి. రోజూ యోగా చేయడం, సులభమైన ఆసనాలు వేయడం వల్ల మానసికంగా ఉత్సాహంగా తయారవుతారు. సులభంగా నిర్ణయాలు తీసుకోగలుగుతారు. మెదడు పదునుగా తయారవుతుంది.

### ఒత్తిడి హార్మోన్లు..

అంతేకాకుండా ఉదయం పూట ఒత్తిడి హార్మోన్ అయిన కార్టిసాల్ శరీరంలో ఎక్కువగా ఉంటుంది. రోజూ ఉదయం యోగా చేయడం వల్ల ఈ హార్మోన్ స్థాయిలు అదుపులో ఉంటాయి. శరీరం, మనసు ప్రశాంతంగా ఉంటాయి. రోజూ యోగా చేయడం, శరీరాన్ని వంచడం వంటి కొన్ని ఆసనాలు వేయడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. రోజంతా అసౌకర్యం లేకుండా ఉంటుంది.

### వెన్నెముక ఆరోగ్యానికి..

ఉదయం పూట యోగా చేయడం వల్ల వెన్నెముక ఆరోగ్యం మెరుగుపడుతుంది. కూర్చోవడం, నడవడం వంటివి మరింత సహజంగా అనిపిస్తాయి. అలాగే ప్లాంట్ లేదా బోట్ వంటి భంగిమలు చేయడం వల్ల నడుము కింద భాగం ఆరోగ్యం మెరుగుపడుతుంది. రోజూ యోగా చేయడం వల్ల భావోద్వేగాలు అదుపులో ఉంటాయి. 10 నిమిషాల పాటు యోగా చేయడం వల్ల త్వరగా స్పందించే గుణం తగ్గుతుంది. దీంతో కోపం, ఆందోళన వంటివి తగ్గి ప్రశాంతంగా ఆలోచించే గుణం పెరుగుతుంది. ఈ విధంగా యోగా మన శరీర ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుందని



FOLLOW US neti_dhatri
WATCH US Netidhatri TV
FOLLOW US netidhatri
FOLLOW US Netidhatri News

నేటిధాత్రి

# కష్టాల నుంచి కీర్తిశిఖరాలకు... డా. నల్లతీగల మధు ప్రయాణం

## నల్లతీగల మధుకు ఓయూ నుంచి డాక్టరేట్

## ఆశ్రయం లేని వారి సమస్యలపై పరిశోధనకు గుర్తింపు



CONFIDENTIAL SECTION
EXAMINATION BRANCH
NO. 1142/Ph.D/Exams/2026

OSMANIA UNIVERSITY
HYDERABAD-500 007,T.S.
Dated: 16 May, 2026

PRESS NOTE

The following candidates who had presented the Thesis on the subject mentioned against each for the degree of Ph.D are declared qualified for the award of Degree of Doctor of Philosophy (Ph.D.) of Osmania University, Hyderabad.

Ph.D.

| S.N | Reference No. | Name of the Candidate/ Father Name | Subject | Thesis Title | Supervisor/ Regn. Date |
|---|---|---|---|---|---|
| 1 | PHD46827 | Mr. K Shivakumar S/o. Murali | Law | Environmental Policy in India and The Role of Judiciary in Rendering Environmental Justice - A Study | Prof. G B Reddy Dept. of Law, OU, Hyd. (06/09/2018) |
| 2 | PHD46828 | Ms. Rangu Mounika D/o. Rangu Satyanarayana | Law | Bio-Medical Waste Management in Hyderabad City: A Legal Study | Prof. G B Reddy Dept. of Law, OU, Hyd. (07/09/2018) |
| 3 | PHD46829 | Mr. Ramesh Jadi S/o. Kanakaiah | Sociology | Political Empowerment of Women in Panchayath Raj Institutions: A Case Study of Karimnagar District | Prof. V Jagadeeshwar Rao Dept. of Sociology, OU, Hyd. (20/08/2018) |
| 4 | PHD46830 | Mr. N Madhu S/o. Narsaiah | Sociology | Problems of Shelter less and their Impact on Urban Centres | Prof. V Jagadeeshwar Rao Dept. of Sociology, OU, Hyd. (20/08/2018) |
| 5 | PHD46831 | Mr. Peramalla Edukondalu S/o. Peramalla Mallaiah | Chemistry | Cu/Pd Catlytic Shuttle for the Construction of Bio-Active Indole/Benzofuran Scaffolds Via C-H Bond Transformation | Dr. K Shiva Kumar Asst. Prof., Dept. of Chemistry, OU, Hyd. (18/01/2021) |
| 6 | PHD46832 | Mr. Ravi Mailaram S/o. Istari | Philosophy | Rationalism and Its Impact on Contemporary Philosophical Schools | Prof. Mallesh Sankasala (Retd.) Dept. of Philosophy, OU, Hyd. (17/09/2018) |
| 7 | PHD46833 | Mr. K Ramphal S/o. D Chenna Kishtaiah | Philosophy | Buddhist Way of Life: A Study of Moral Philosophy in Buddhism | Prof. Mallesh Sankasala (Retd.) Dept. of Philosophy, OU, Hyd. (17/09/2018) |

Addl.Controller of Examinations
(Confidential)

- పట్టణ కేంద్రాలపై ప్రభావాలపై సమగ్ర అధ్యయనం
- సామాజిక సమస్యల పరిష్కారానికి సూచనలు చేసిన పరిశోధకుడు
- డాక్టరేట్ సాధించిన మధుకు శుభాకాంక్షల వెల్లువ

వరంగల్, నేటిధాత్రి:
ఉస్మానియా విశ్వవిద్యాలయం సామాజిక శాస్త్ర విభాగం నుంచి నల్లతీగల మధుకు డాక్టరేట్ ప్రకటించారు. సీనియర్ ప్రొఫెసర్ వీరనేని జగదీశ్వరరావు పర్యవేక్షణలో ఆయన "ఆశ్రయం లేని వారి సమస్యలు మరియు పట్టణ కేంద్రాలపై వాటి ప్రభావం" అనే అంశంపై పరిశోధన పూర్తి చేసి ఈ గౌరవాన్ని అందుకున్నారు.
వరంగల్ మహానగర పాలక సంస్థ పరిధిలోని 17వ డివిజన్, ఖిలా వరంగల్ మండలం గాడిపెల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబంలో జన్మించిన నల్లతీగల మధు, కొమురమ్మ-నర్సయ్య దంపతుల కుమారుడు. సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి ఉన్నత విద్య వైపు అడుగులు వేస్తూ ఆయన ఈ విజయాన్ని సాధించడం విశేషం.



సమాజంలో ఆశ్రయం లేని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి కారణాలు, పట్టణాలపై వాటి ప్రభావం వంటి సామాజిక ప్రాధాన్యత కలిగిన అంశాలపై ఆయన లోతైన అధ్యయనం నిర్వహించారు. తన పరిశోధనలో ఆశ్రయం లేని ప్రజల ఆర్థిక, సామాజిక, ఆరోగ్య, భద్రతా సమస్యలను విశ్లేషించారు.
అలాగే పట్టణాభివృద్ధి, ప్రజారోగ్యం, రవాణా వ్యవస్థ, పర్యావరణం మరియు సామాజిక వ్యవస్థలపై ఈ సమస్యల ప్రభావాన్ని వివరించారు. ఈ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, సమాజం తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు.
డాక్టరేట్ ప్రకటించిన సందర్భంగా కుటుంబ సభ్యులు, మిత్రులు, అధ్యాపకులు, పలువురు ప్రముఖులు డాక్టర్ నల్లతీగల మధును అభినందించారు. సమాజానికి ఉపయోగపడే అంశంపై పరిశోధన చేసి ఉన్నత విద్యలో మరో మైలురాయిని చేరుకున్నందుకు ప్రశంసలు తెలియజేశారు.

# నేటి నుంచి సరస్వతి అంత్యపుష్కరాలు

## ఏర్పాట్లు పూర్తి చేశామన్న మంత్రి సురేఖ



వరంగల్, నేటిధాత్రి:
సరస్వతి అంత్యపుష్కరాలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వెల్లడించారు. ఈ పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నామని వివరించారు. బుధవారం వరంగల్‌లోని భద్రకాళి అమ్మవారి ఆలయంలో కంచి పీఠాధిపతి విజయేంద్రస్వామితో కలిసి కొండా సురేఖ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయం బయట మంత్రి కొండా సురేఖ విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ అంత్యపుష్కరాలకు రూ. 200 కోట్లకు పైగా నిధులు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని వివరించారు.
రోజుకు ఒక స్వామీజీ స్నానంతో ఈ పుష్కరాలు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ పుష్కరాలు జరిగే ఈ పది రోజుల్లో 10 మంది పీఠాధిపతులు వస్తారని వివరించారు. కాళేశ్వరంలో జరిగే ఈ సరస్వతి పుష్కరాల్లో ప్రతిరోజు సాయంత్రం గోదావరి హారతి ఇస్తారని చెప్పారు. అలాగే ఈ పుష్కరాల సందర్భంగా పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశామని కొండా సురేఖ వివరించారు. ఈ పుష్కరాల సందర్భంగా భక్తులకు పెద్ద ఎత్తున సేవలందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.
ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని బాసర నుంచి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని భద్రాచలం వరకు దేవాలయాలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. గురువారం నుంచి జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్



మండలం కాళేశ్వరంలోని త్రివేణి సంగమం వద్ద సరస్వతి నది అంత్యపుష్కరాలు ప్రారంభం కానున్నాయి.
మే 21 నుంచి జూన్ 1వ తేదీ వరకు మొత్తం 12 రోజుల పాటు ఈ అంత్యపుష్కరాలు జరుగనున్నాయి.

# టీడీపీ మహానాడులో 19 తీర్మానాలు



- తెలంగాణకు సంబంధించి రెండు తీర్మానాలు
- తీర్మానాల కమిటీ సభ్యుడు సోమిరెడ్డి వెల్లడి

అమరావతి, నేటిధాత్రి:
రెండు రోజుల పాటు నిర్వహించే మహానాడులో మొత్తం 19 తీర్మానాలు ప్రవేశపెట్టాలని తీర్మానాల కమిటీ నిర్ణయించిందని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. వీటిలో తెలంగాణకు సంబంధించి రెండు తీర్మానాలు ఉంటాయన్నారు. తొలిసారిగా అండమాన్‌కు సంబంధించి ఒక తీర్మానం మహానాడులో ప్రవేశపెట్టనున్నట్లు పేర్కొన్నారు.
గుంటూరు జిల్లా మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మహానాడు తీర్మానాల కమిటీ సమావేశం ముగిసింది. ఈ సమావేశానికి తీర్మానాల కమిటీ సభ్యుడు, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహా పలువురు సభ్యులు హాజరయ్యారు.
ఈ సందర్భంగా కీలక నిర్ణయాలను తీసుకున్నట్లు సోమిరెడ్డి తెలిపారు. ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ అయిన తర్వాత తొలిసారి నిర్వహిస్తున్న మహానాడు కావడంతో పార్టీ శ్రేణులకు ప్రతిష్టాత్మకంగా మారిందని అన్నారు. ఈ మేరకు మిగతావి ఏపీకి సంబంధించిన తీర్మానాలు ఉంటాయన్నారు.
ఈ సందర్భంగా మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి, వైసీపీ పార్టీపై సోమిరెడ్డి విమర్శలు గుప్పించారు. గత రెండేళ్లుగా ఏపీలో పౌరులందరూ స్వేచ్ఛగా జీవిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. విధ్వంసానికి మారుపేరుగా గొడ్డలి పార్టీ మారిందని సోమిరెడ్డి మండిపడ్డారు.
రెండేళ్లుగా ఏపీ సాధించిన పెట్టుబడులు గతంలో ఎప్పుడూ రాలేదని కొనియాడారు. సీఎం చంద్రబాబు బ్రాండ్, లోకేశ్ కృషి, పవన్ తోడ్పాటు, కేంద్రం మద్దతుతో ఎన్నడూ లేని విధంగా పెట్టుబడులు సాధించామని పేర్కొన్నారు.
నెల్లూరులో మహానాడు నిర్వహించలేకపోయామనే బాధ ఉన్నప్పటికీ.. పొదుపు చర్యల కోసం హైబ్రిడ్ విధానం తప్పలేదని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు.

# ట్రంప్ అధికారాలకు కత్తెర

- ఇరాన్‌పై దూకుడుకు అమెరికా సెనెట్ అడ్డుకట్ట
- యుద్ధ అధికారాల పరిమితికి ఆమోదం పొందిన తీర్మానం
- ఇరాన్‌తో చర్చలు విఫలమైతే దాడులు తప్పవన్న ట్రంప్
- అమెరికా-ఇజ్రాయెల్ చర్యలకు ఇరాన్ నుంచి గట్టి హెచ్చరికలు
- పశ్చిమాసియా ఉద్రిక్తతలతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ఆందోళన
- శాంతి చర్చలకు ప్రపంచ దేశాల ఒత్తిడి అవసరం

డెస్క్, నేటిధాత్రి:
ప్రపంచం అతలాకుతలం అవుతున్నా.. తనకేమీ పట్టనట్టు ట్రంప్ మహాశయుడు ఫిడేల్ వాయిస్తున్నాడు. యుద్ధం.. యుద్ధం అంటూ కలవరపెడుతున్నారు. ఇరాన్‌పై దాడులు తప్పవని హెచ్చరిస్తున్నారు. అయితే పశ్చిమాసియా యుద్ధానికి సంబంధించి తాజాగా తీవ్ర ఉత్కంఠ పరిణామాలు చకచకా చోటుచేసుకున్నాయి. ప్రస్తుతం తెరవెనక సాగుతున్న చర్చల్లో ఒప్పందం కుదరకుంటే... 2-3 రోజుల్లోనే.. లేదంటే వచ్చే వారం ఆరంభంలో తాము ఇరాన్‌పై దాడులతో విరుచుకుపడతామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. దీంతో మరోమారు ఉద్రిక్తతలు నెలకొన్నాయి.
ఇప్పటికే అమెరికా సహా అన్ని దేశాలు ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నా ట్రంప్ మాత్రం పట్టించుకోవడం లేదు. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇరాన్‌పై ఆయన దూకుడు ప్రవర్తనకు అమెరికా సెనెట్ కళ్లెం వేసింది. అధ్యక్షుడి యుద్ధ అధికారాలను పరిమితం చేసే తీర్మానానికి తాజాగా ఆమోదం లభించింది.
దీంతో అయినా ట్రంప్ దూకుడు ఆగుతుందా అన్నది చూడాలి. ఇకపోతే ఇరాన్‌తో భారీస్థాయిలో చర్చలు జరుగుతున్నాయని, అవి సఫలమై.. మా దాడి ప్రణాళిక శాశ్వతంగా అటకెక్కుతుందని ఆశిస్తున్నానంటూ ట్రంప్ తాజాగా వెల్లడించాక ఈ తీర్మానం వచ్చింది.
టెహ్రాన్ చేతికి అణ్వాయుధాలు దక్కకుండా ఉండే ఒప్పందం మాకు ఆమోదయోగ్యమవుతుందని శ్వేతసౌధంలో విలేకర్లతో మాట్లాడుతూ ట్రంప్ పేర్కొన్నారు. ఒకవేళ ఒప్పందం కుదరకపోతే ఇరాన్‌పై భారీ స్థాయిలో వెంటనే దాడులు చేసేందుకు సన్నద్ధంగా ఉండాలని తమ అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు.
మంగళవారమే భారీ స్థాయిలో దాడులు జరపాలనుకున్నట్లు ట్రంప్ వెల్లడించారు. అయితే అరబ్ దేశాల నేతల విజ్ఞప్తి మేరకు చివరి నిమిషాల్లో ఆ ప్రణాళికను తాత్కాలికంగా



పక్కనపెట్టానన్నారు. టెహ్రాన్‌తో చర్చలు సీరియస్‌గా సాగుతున్నాయని, అందరికీ ఆమోదయోగ్యమైన ఒప్పందం కుదిరే అవకాశాలు ఉండటం వల్లే దాడుల నిర్ణయాన్ని ప్రస్తుతానికి ఉపసంహరించుకున్నామని తెలిపారు.
ఈ క్రమంలో ట్రంప్ వ్యవహార శైలి చూస్తుంటే ఆయన దేనికైనా తెగిస్తాడని అనుకోవాలి. ఇకపోతే ఇరాన్ కూడా గట్టిగానే సమాధానం ఇస్తోంది. అమెరికా-ఇజ్రాయెల్ మళ్లీ దాడులు చేస్తే.. తాము యుద్ధరంగంలో కొత్త సాధనాలతో, సరికొత్త విధానాల్లో విరుచుకుపడతామని ఇరాన్ హెచ్చరించింది.
తమను దిగ్బంధించడం, ఓడించడం ఎవరికీ సాధ్యం కాదని పేర్కొంది. టెహ్రాన్‌లోని వాలియాస్ స్క్వేర్‌లో జరిగిన ఓ బహిరంగ సభలో ఆ దేశ సైన్యాధికారి బ్రిగేడియర్ జనరల్ మహమ్మద్ అక్రమీనియా ఈ వ్యాఖ్యలు చేశారు.
తమ సాయుధ దళాలు గతంలో కంటే ఇప్పుడు మరింత బలంగా, సన్నద్ధంగా ఉన్నాయని ఇరాన్ పేర్కొంది. సైన్యం ట్రిగ్గర్‌పై వేలు పెట్టి సిద్ధంగా ఉందని హెచ్చరించింది.
అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహులను హతమారిస్తే.. 58 మిలియన్ డాలర్లు (దాదాపు రూ. 560 కోట్లు) బహుమతిగా ఇస్తామని ఇరాన్ త్వరలోనే అధికారికంగా ప్రకటించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ మేరకు "ఇస్లామిక్ రిపబ్లిక్ భద్రతా దళాల ప్రతిచర్య" పేరిట బిల్లును సిద్ధం చేస్తున్నట్లు ఇరాన్ నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ ఛైర్మన్ ఇబ్రహీమ్ అజీజ్ తెలిపారు.
దీనిపై త్వరలోనే పార్లమెంటులో ఓటింగ్ నిర్వహిస్తామన్నారు. తమ దేశంలోని బరకాహ్ అణు విద్యుత్ కేంద్రంపై ఇటీవల దాడి చేసిన డ్రోన్లు ఇరాక్ భూభాగం నుంచి దూసుకొచ్చాయని యూఏఈ రక్షణ శాఖ మంగళవారం వెల్లడించింది. ఇరాన్ మద్దతున్న షియా మిలీషియాలు వాటిని ప్రయోగించి ఉండొచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.
ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ ఇటీవల చేసిన దాడులు పర్యావరణానికి హానికరంగా మారి, జీవ వైవిధ్యాన్ని దెబ్బతీస్తున్నాయని ఆందోళన వ్యక్తమవుతోంది. ఇరాన్ ఆయిల్ రిఫైనరీపై జరిగిన ఓ దాడితో సముద్ర జలాల్లోకి చమురు చేరి.. అలల ద్వారా పర్షియన్ గల్ఫ్‌లోని శిద్వార్ దీవిపైకి కొట్టుకొచ్చింది.
అది జనావాసాలు లేని దీవి. వన్యప్రాణులు చాలానే ఉన్నాయి. చమురు వ్యాప్తితో వాటి మనుగడకు సమస్యలు తలెత్తుతున్నాయి. ఇవన్నీ ఇప్పుడిప్పుడే బయటకు వస్తున్నాయి.
అమెరికా దూకుడు తగ్గకుంటే ప్రపంచంలో ఆర్థిక, ఆహార సంక్షోభం తీవ్రం కానుంది. ఇప్పటికే గల్ఫ్ దేశాలు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నాయి. ఇది మరింత తీవ్రం అయ్యే ప్రమాదం ఉంది. ఖతార్ లాంటి దేశాల్లో ఆహార కొరత తీవ్రంగా ఉంది. వారి వ్యాపారాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ క్రమంలో శాంతి చర్చలకు ప్రపంచ దేశాలు ఒత్తిడి చేయాల్సిన అవసరం ఉంది.

# వడ్డేపల్లి టీచర్ కాలనీ ఫేజ్-2లో నూతన లాండ్రీ సేవా కేంద్రం ప్రారంభం



- పల్లా రాజేశ్వర్ రెడ్డి, అరూరి రమేష్ చేతుల మీదుగా ప్రారంభం
- స్థానికంగా ఉపాధి, మెరుగైన సేవలందించడమే లక్ష్యం

వడ్డేపల్లి, నేటిధాత్రి:
వడ్డేపల్లి టీచర్ కాలనీ ఫేజ్-2లో బట్టపోతుల ఉదయశ్రీ-ప్రదీప్ ఆధ్వర్యంలో నూతన లాండ్రీ, వస్త్ర శుభ్రపరిచే సేవా కేంద్రం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనగాం నియోజకవర్గ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ హాజరై ప్రారంభోత్సవం నిర్వహించారు.
ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, నేటి కాలంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా ఆధునిక సేవా రంగాలు విస్తరిస్తున్నాయని తెలిపారు. ఇలాంటి సేవా కేంద్రాలు ప్రజలకు నాణ్యమైన సేవలతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా కల్పిస్తాయని పేర్కొన్నారు.
యువత స్వయం ఉపాధి దిశగా ముందుకు రావాలని, కొత్త ఆలోచనలతో వ్యాపార రంగంలో రాణించాలని సూచించారు. కొత్తగా ప్రారంభమైన ఈ సేవా కేంద్రం ప్రజల విశ్వాసాన్ని సంపాదించి విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.



కేంద్ర నిర్వాహకులు మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన, వేగవంతమైన సేవలను అందించడమే తమ లక్ష్యమని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, అభిమానులు, కుటుంబ



సభ్యులు, స్నేహితులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# ట్రంప్ దూకుడుకు సెనెట్ కళ్లెం

## యుద్ధ అధికారాలను పరిమితం చేస్తూ తీర్మానం



వాషింగ్టన్, నేటిధాత్రి:
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇరాన్‌పై ఆయన దూకుడు ప్రవర్తనకు అమెరికా సెనెట్ కళ్లెం వేసింది. అధ్యక్షుడి యుద్ధ అధికారాలను పరిమితం చేసే తీర్మానానికి తాజాగా ఆమోదం లభించింది.
ఫిబ్రవరి చివరిలో ఇజ్రాయెల్‌తో కలిసి ట్రంప్ ఇరాన్‌పై యుద్ధానికి దిగారు. యుద్ధంపై ట్రంప్ అధికారాలను పరిమితం చేసేందుకు డెమోక్రట్లు అనేకసార్లు సెనెట్‌లో ఓటింగ్ నిర్వహించారు. అయితే, వారి తీర్మానాలకు తగినంత మద్దతు లభించలేదు.
డెమోక్రటిక్ సెనెటర్ టిమ్ కెయిన్ తాజాగా మరోసారి సెనెట్ ముందుకు తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. యుద్ధ ప్రకటన, సైనిక చర్యకు కాంగ్రెస్ నుంచి స్పష్టమైన ఆమోదం లభిస్తే తప్ప.. ఇరాన్ లోపల లేదా దానికి వ్యతిరేకంగా జరిగే ఘర్షణల్లో యూఎస్ దళాలు పాల్గొనకూడదని అందులో పేర్కొన్నారు.
దీనికి 50 మంది అనుకూలంగా.. 47 మంది వ్యతిరేకంగా ఓట్లు వేశారు. ఈ తీర్మానం ఆమోదంలో నలుగురు రిపబ్లికన్ సభ్యులు కూడా మద్దతుగా ఓటు వేయడం గమనార్హం. కాగా.. ఈ బిల్లు ఆమోదానికి సంబంధించి త్వరలో తుది ఓటింగ్ జరగనుంది.
ఇది చట్టంగా మారితే.. కాంగ్రెస్ అధికారికంగా సైనిక దాడి కొనసాగించడానికి అనుమతి ఇచ్చేవరకు ట్రంప్ ఇరాన్‌పై ఎలాంటి దాడులకు దిగకూడదు.
ఓటింగ్ సందర్భంగా డెమోక్రటిక్ సెనెట్ నాయకుడు చక్ షుమర్ మాట్లాడుతూ.. యుద్ధానికి సంబంధించిన నిర్ణయాలపై కాంగ్రెస్ తిరిగి పర్యవేక్షణ చేపట్టాలన్నారు. "ఈ అధ్యక్షుడు నిండుగా తూటాలున్న తుపాకీతో ఆడుకుంటున్న చిన్నపిల్లాడిలా ఉన్నాడు" అని వ్యాఖ్యానించారు.
అమెరికా-ఇరాన్ మధ్య శాంతి ఒప్పందానికి సంబంధించిన చర్చలు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# సెప్టెంబర్ 12, 13 తేదీల్లో బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం

## పుతిన్, చైనా అధినేత షీ జిన్‌పింగ్ హాజరయ్యే అవకాశం

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
భారత్‌లో ఈ ఏడాది సెప్టెంబర్ 12, 13 తేదీల్లో బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం జరగనున్నది. దీనికి రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధినేత షీ జిన్‌పింగ్ హాజరుకానున్నట్టు తెలుస్తోంది.
న్యూఢిల్లీ వేదికగా జరగనున్న ఈ సమావేశాలకు పుతిన్ హాజరవుతారని దక్షిణాఫ్రికాలోని రష్యా ఎంబసీ ధ్రువీకరించినట్టు స్థానిక మీడియాలో కథనాలు వచ్చాయి. జిన్‌పింగ్ కూడా ఈ సమావేశాలకు హాజరయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలుస్తోంది. అయితే, చైనా అధికారికంగా ఇంకా ఎలాంటి ప్రకటన విడుదల చేయలేదు. జిన్‌పింగ్ భారత పర్యటనపై ఇప్పటికే అంతర్జాతీయంగా ఆసక్తి నెలకొంది.
2019లో జిన్‌పింగ్ భారత్‌లో పర్యటించారు. ఆ తరువాత 2020లో గాల్వాన్ లోయలో ఇరు దేశాల మధ్య తలెత్తిన ఘర్షణలు, 2022లో తవాంగ్ సరిహద్దు వద్ద ఉద్రిక్తతల కారణంగా కొంతకాలం పాటు పరిస్థితులు గంభీరంగా మారాయి. ఆ తరువాత రష్యాలో కజాన్ వేదికగా జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో మోదీ, జిన్‌పింగ్‌లు సమావేశమయ్యారు.
భౌగోళిక రాజకీయాలు, ఇరాన్ యుద్ధం విషయంలో బ్రిక్స్ కూటమిలో భేదాభిప్రాయాలు నెలకొన్నాయన్న వార్తల నడుమ తాజా సమావేశాలకు రష్యా, చైనా అధినేతలు హాజరుకానున్నారు. ఇటీవల జరిగిన బ్రిక్స్ విదేశాంగ శాఖ మంత్రులు, ప్రతినిధుల సమావేశంలో భేదాభిప్రాయాల కారణంగా దేశాల సంయుక్త ప్రకటన ఏదీ వెలువడలేదు.

# మెటాలో భారీగా ఉద్యోగుల తొలగింపు

## వర్క్ ఫ్రమ్ హోమ్ అంటూనే సడన్‌గా లేఆఫ్స్




న్యూఢిల్లీ, నేటిధాత్రి:
ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటాలో ఉద్యోగుల తొలగింపులు ప్రారంభమయ్యాయి. సంస్థ తొలుత తమ ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ చేయాలని చెప్పి.. సడన్‌గా లేఆఫ్ మెయిల్స్ పంపినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ విషయం నెట్టింట తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సింగపూర్, యూఎస్, యూకే వంటి ప్రాంతాల్లోని ఉద్యోగులకు తొలుత ఇంటి నుంచే పని చేయాలని కంపెనీ తెలిపింది. అందుకు వారు సిద్ధమవుతుండగా.. సరిగ్గా తెల్లవారుజామున ప్రభావిత ఉద్యోగులకు లేఆఫ్ మెయిల్స్ పంపింది. ఎలాంటి గందరగోళం జరగకుండా ఉండేందుకు సంస్థ ఇలాంటి చర్యలు తీసుకున్నట్లు మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. ఈ చర్యపై నెట్టింట తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇక, మెటా తన సింగపూర్‌లోని బృందానికి తొలుత ఈ మెయిల్స్ పంపించింది. ఉదయం 4 గంటలకు, భారత కాలమానం ప్రకారం తెల్లవారుజామున 1:30 గంటలకు వారికి అవి అందాయి.
ఈ తొలగింపులకు ముందు ప్రపంచవ్యాప్తంగా మెటాలో దాదాపు 78 వేల మంది ఉద్యోగులు ఉన్నారు. తాజాగా 10 శాతం అంటే.. దాదాపు 8,000 మందిని ఉద్యోగం నుంచి తొలగించనుంది. ఇందులో ఎక్కువగా ఇంజినీరింగ్, ప్రొడక్ట్ బృందాలు ప్రభావితం కానున్నట్లు తెలుస్తోంది.
కాగా.. ఈ ఏడాది చివర్లో కంపెనీ మరికొన్ని తొలగింపులు చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. 7 వేల మందిని ఏఐ విధుల్లోకి మార్చనున్నట్లు మెటా హెచ్ఆర్ చీఫ్ జానెల్లే గేల్ ఇప్పటికే తెలిపారు.

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999